స్థాపితము 1925 రిజిస్టర్డు నెం A— 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 18 : : హైదరాబాద్, గురువారం 19-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

మూడు పైలెట్ ప్రాజెక్టులు

హైదరాబాద్, జనవరి 18; వచ్చే ఆర్థిక సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో మూడు పైలెట్ ప్రాజెక్టులు ప్రారంభించబడుతవి. గ్రామాలలోని అంగబలాన్ని వినియోగించుటకై ఇవిఉద్దేశింపబడినవి.

1961-62 లో 32 పైలెట్ ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదనకలదు. కృష్ణాజిల్లాలోని గన్నవరం హైదరాబాద్ జిల్లాలోని ఇబ్రాహింపట్టణం కర్నూలులోని కొమరోలులందు ఈపైలెట్ ప్రాజెక్టులు ప్రారంభించబడుతవని రాష్ట్ర పరిణాళికమంత్రి శ్రీ సి.రంగారెడ్డి నేడు తెలిపారు. వరదల నిరోధానికై కట్టలువేయడం నీటివనరుల మరమ్మతు, రోడ్డులు, పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టబడుతవి.

స్టాట్స్ అండ్ గైడ్స్ సంస్థ రు.40 వేల విరాళం

హైదరాబాద్, జనవరి 18

విద్యార్థుల క్రమశిక్షణను పెంపొందించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్రశాఖకు రు 40 వేలు మంజూరుచేసింది. ఈమొత్తం పాలిటా సంస్థకు ఇచ్చే రు. 60 వేల కన్నా అదనము.

గతసంవత్సరం స్కౌట్‌లు మరియు గైడ్‌ల క్యాంపులను నాల్గుచోట్ల నిర్వహించుటకై రాష్ట్రప్రభుత్వం రు. 120 వేలుమంజూరు చేసింది. ఇవి విజయనగరం, జీడిమెట్ల, దోమల్‌గూడలందు నిర్వహింపబడినవి.

జంట నగరాలతో ప్రజల సౌకర్యార్థం మరికొన్ని బస్సులు



మట్టపల్లి గ్రామపంచాయతీ సభ్యురాండ్రు. దీనికి అంతా మహిళలే ఎన్నికవడం ఒక ప్రత్యేకత. ఈచిత్రంమధ్య శ్రీమతి మన్నం చూడమ్మ పంచాయత్ అధ్యక్షురాలు ఉన్నారు.

క్యాంప్ హార్డీనుండి ఎలిజిబత్ విల్లికి లుముంబా మార్పు

లుముంబా పరిస్థితిమిక్కిలి నీరసంగా యున్నట్లు అనధికారవార్త

ఎలిజబత్‌విల్లి, జన 18

పాట్రిస్ లుముంబాను కారాగారములో నుంచుటకై ఇచటికితీసుకవచ్చినట్లు కటాంగా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

లియోపాల్డువిల్లి సమీపమందలి థిస్‌విల్లే కారాగారమునందు తగిన కట్టుదిట్టాల నమ్మకం లేనందున ప్రెసిడెంటు కసావుబు కోరికపై కటాంగా ప్రభుత్వానుమతితో లుముంబాను ఇచటికి మార్చినట్లు ఒక అధికారప్రకటనలో పేర్కొనబడింది.

నిర్బంధితుడైన పాట్రిస్‌లుముంబా మాజీ జనరల్ పోల్ (లుముంబా మాజీ మంత్రివర్గమునందలి యువకమంత్రి), ఒకిటో (సెనేటు ఉపాధ్యక్షుడు)లతో కూడి నిన్న ఎలిజబత్‌విల్లి విమాన కేంద్రమునకు వచ్చాడని, ఈ ముగ్గురిని కటాంగా రాజధాని వెలుపల కట్టుదిట్టాలతో నిర్బంధించారని ఆ ప్రకటనలో యుంది.

అధికారరీత్యా ఇంతకుమించి ఏమీ తెలియలేదు. కాని లుముంబా ఇచటికి వచ్చినపుడు మిక్కిలి నీరసంగాయున్నట్లు అనధికారికంగా తెలిసింది.

ఇద్దరు ఆఫీసర్లను తుపాకులతో బెదిరిస్తూ ఒక విమానంనుండి బయటికి తెచ్చారని, వారు చేతులు కట్టుకొని, తలలువంచుకొని దిగుచుండిరని, మొదటివాడు మెల్లగా దిగుచుండగా వెనకనుండి నెట్టుటేకాక చొక్కాను చింపివేశారని, ఆతర్వాత జీపులోకి నెట్టారని, రెండవ వానిని కూడ అట్లేచేశారని, జీపులో వారినిత్రోసి వారిపై సాయుధులు కూర్చున్నారని దృశ్యమును స్వయంగా తిలకించిన ఒకడు గతరాత్రి చెప్పాడు.

ఇది ఇలా ఉండగా రాజకీయ ఆటలో కాంగో, కటాంగాలను ఆదుపులోనుంచుకొనుటకు నిర్బంధితులను బలవంత పెట్టుచున్నారని నేడిచట వదంతులు బయలు దేరాయి.

ఇదంతా చూసి ఎలిజబత్‌విల్లి, లియోపాల్డువిల్లి అధికారుల మధ్య సహకారము హెచ్చుచున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. తనకు తానే అధ్యక్షునిగా ప్రకటించుకున్నట్టి దక్షిణ కసాయి రాష్ట్రానికి చెందిన ఆల్బర్టు కలోంజీ, జోసెఫ్ మొబుటులతో సైనిక సమావేశము నేర్పాటు చేయుటకు కటాంగా అధ్యక్షుడు పాంబే యత్నిస్తున్నాడట.

లుముంబా క్యాంప్ హార్డీలో నిర్బంధింపబడియుండెను. గత మాసారంభమున మొబుటు సేన లుముంబను స్వాధీనపరుచుకొని క్యాంప్ హార్డీలో నిర్బంధించి యుండెను. ప్రభుత వ్యతిరేక చర్యలందు పాల్గొన్నాడని అతనిపై విచారణ జరగవలసి యుండెను.

భారతదేశానికి బ్రిటిషు రాణి ఆగమనం

ఆకాశవాణి ప్రసారం

న్యూఢిల్లీ, జన 18

భారతదేశానికి బ్రిటిషు రాణి ఆగమనం, రాజలాంఛనాలతో రాష్ట్రపతి భవనానికి వెళ్ళడం వీటిపై ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ఒకేసారి హిందీ, ఇంగ్లీషు భాషలలో యీ నెల 21వ తేదీన ఉదయం 10 గం. 40 నిల నుంచి ప్రసారం చేస్తుంది. హిందీ వ్యాఖ్యానాన్ని 370. 41.15, 80.91, 25.62, 19.83 మీటర్లపైనా, ఇంగ్లీషు వ్యాఖ్యానాన్ని 280 4, 30.81, 25.32, 19.62, 16.89 మీటర్లపైనా వినవచ్చును. పాలం విమానాశ్రయములో జరిగే ఉత్సవ వ్యాఖ్యానాన్ని ఆకాశవాణి యితర కేంద్రాలన్నిరిలే చేస్తాయి.

ఆనాడే 8-30 గంటలకు ప్రసారమయ్యే వార్తాశ్రవణికలో ఆమె పర్యటన విశేషాలు ప్రసారం చేయబడతాయి. రాష్ట్రపతి భవనంలో ప్రసంగాలను నాటి రాత్రి 10-30 గంటలకు ఢిల్లీ "బి" మీటర్లపై ప్రసారం చేస్తారు.

కాంగ్రెస్ విధానాలు కమ్యూనిస్టులవట

ప్రొ॥ రంగా విమర్శ

హైదరాబాద్, జనవరి 18

దేవరకొండలో ఈమధ్య స్వతంత్ర పార్టీ నాయకుడు ప్రొఫెసర్ ఎన్.జి. రంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు విధానాల అవలంబిస్తున్నదనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంట్రోళ్ళు విధించుచున్నదని వర్తకులనుదోంగలుగానుంచువిద్రోహులుగా చూస్తున్నదని సర్వత్రా నిరుద్యోగం వ్యాపిస్తున్నదని ఆరోపించారు శ్రీ రంగా. సహకారసేద్యం పైరుల యాజమాన్యాన్ని అంతం చేస్తుందని ఉత్పత్తి తగ్గుచుందని అన్నారు.

ఫిజోరాక నిరోధింపబడదు

ప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 18

నాగతిరుగుబాటుదారుల నాయకుడు ఫిజో భారతజాతీయుడు కావున అతను మనదేశానికి తిరిగిరావడానికి అనుమతించే ప్రశ్నేలేదని అతనిరాకను నిరోధించడం జరుగదని జతే అతను వచ్చినతర్వాత అతనిపట్ల ఎట్టివిధానాన్ని అనుసరించాలనేది ఆలోచింపవలసిన విషయమని ప్రధాని నెహ్రూ అన్నారు.

చౌ ఆరోపణకు నెహ్రూ సమాధానం

కొత్తఢిల్లీ, జనవరి 18

ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని భారతదేశమే అపరిష్కృతంగా ఉంచదలుస్తున్నదని చౌఎన్‌లై చేసిన ఆరోపణను ప్రధాని నెహ్రూ దృష్టికి తేగా చైనాప్రధాని అంతటివాడు ఆ మాటను అనరాదని అన్నారు.

చౌఎన్‌లై ఆరోపణ ఆధారంలేనిదని లద్ధక్‌లో పెద్ద భూభాగాన్ని ఆక్రమించి చైనాయే లేదని అంటున్నదని ప్రధాని నెహ్రూ పత్రికా విలేఖరులకు తెలిపారు. మన కేసు ఎంత న్యాయమైనదో కాదో మనకు బాగా తెలుసని ఎట్టి విమర్శకులు గూడా ఇట్టి ఆరోపణను చేయరని అన్నారు.

ఇండియా-నేపాలుల సంబంధాలు

కొత్తఢిల్లీ, జన 18

ఇండియా నేపాల్ సంబంధాలకు భౌగోళిక చారిత్రక ఆధారాలే ప్రధానంగా ప్రాతిపదిక అని ఒక దేశంపట్ల మరొక దేశం సుహృద్భావాన్ని కల్గి ఉండటంవల్ల ఈ సంబంధాలు పెంపొందవచ్చునిశాని మూలంభౌగోళిక చారిత్రక ఆధారాలేనని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో వ్యాఖ్యానించారు.

దాల్మియాకు సుప్రీంకోర్టు అనుమతి

హైకోర్టు శిక్షపై అపీల్‌కు

కొత్తఢిల్లీ, జనవరి 18

భారత ఇన్సూరెన్స్ కంపెనీ వ్యవహారములో రామకృష్ణ దాల్మియాకు పంజాబ్ హైకోర్టు విధించిన రెండు సంవత్సరాల జైలు శిక్షపై ప్రత్యేకముగా అపీల్ చేసుకోడానికి సుప్రీంకోర్టు నిన్న అనుమతించింది.

ఫిబ్రవరి మధ్యనుండి ప్రవేశపెట్టు ఆర్.టి.సి. నిర్ణయం

1961 మార్చిలోగా తెలంగాణా జిల్లాలకై 100 కొత్తబస్సులు 115 అదనపు బస్సులు

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాద్ సికింద్రాబాదు జంటనగరాలలో బస్సుప్రయాణీకులసంఖ్య పెరగడంవల్ల వీరి అవసరాల తీర్చడానికి 15 డబుల్ డెకర్లు 15 సింగల్ డెకర్లు ఫిబ్రవరి మధ్యలో ప్రవేశపెట్టబడుతున్నవి.

రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ఈరెండు అంతస్తులబస్సులలో 4 రేపటినుంచి జంటనగరాలలో తిరగటం ప్రారంభిస్తాయి

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో 15 రెండు అంతస్తుల బస్సులు ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టబడతాయి.

రేపు జంటనగరాలలో వేయబోయే నాలుగు బస్సులను సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ జె.పి.ఎల్. గ్విన్ పత్రికాప్రతినిధులకు చూపారు వీటికి బాడీ హైదరాబాద్‌లోనే నిర్మించబడిందని ఒక్కొక్కదానిలో 74మంది ప్రయాణీకులుకూర్చోడానికి వీలుకలించబడిందని ఆయనచెప్పారు. ఇవికొన్ని నిర్ణీత స్థలాలలోనే ఆగుతాయని ఆఫీసులకు వచ్చిపోయే ఉద్యోగులకు వీలుగా పనివేళలందు తిప్పబడతాయి. చార్మినార్ నుంచి రాణిగంజ్‌కు మోజంజాహి మార్కెట్టు, నాంపల్లి ప్రాంతాలమీదుగాను, అఫ్జల్ గంజ్ నుంచి మోజంజాహి మార్కెట్ ఆబిడ్‌రోడ్డు మీదుగా సికింద్రాబాదు రైల్వే స్టేషను వరకు 8 ఎ; 7 ఎం; పేరులతో నడుస్తాయి.

సనత్‌నగర్, అమీర్‌పేట, ఖైరతాబాద్, సెక్రటేరియట్ మార్గములో బస్సులను ప్రవేశపెట్టడం; రాణిగంజ్, బేగంపేట, అమీర్‌పేట, పంజాగుట్ట, సెక్రటేరియట్ వరకు బస్సులు వెళ్లి తిరిగి అదేమార్గాన రాణిగంజ్‌కు చేరుకునే బస్సులను నడిపే విషయం ఆలోచనలో ఉన్నది.

తెలంగాణా జిల్లాలకు 1960-61 సంవత్సరంలో పాతవాటిస్థానే 100 కొత్తబస్సులు భర్తీచేయబడినవి. మరో 115బస్సులు కొత్తవిఅదనముగా సరఫరా చేయబడినవి వీటిలో కొత్తగా పేర్కొన్న మార్గాలకు వీటినిఉపయోగించటం జరుగుతుంది.

ఇప్పుడు సరఫరాచేసిన 215 కొత్త బస్సులు రేపు మార్చి ఆఖరున రోడ్లమీద ప్రయాణం చేస్తాయి. గత సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలో 85 కొత్తవి కేటాయించి వానిలో ఉన్నవాటికి అదనముగా కొన్ని చేయటం మరికొన్నిటిని పాతవాటి స్థానేభర్తీ చేయటం తటస్థించింది. ఉన్నంతలో గత మూడేండ్లలో 200 బస్సులు తెలంగాణా సర్వీసులలో అదనముగా చేర్చబడ్డాయి. 180 పాతవి తొలగించటం కూడా జరిగిపోయింది.

చార్మినార్ నుంచి, అఫ్జల్‌గంజ్ నుంచి, పోయే ప్రయాణీకులు బస్సు చార్జి 4 న.పైసలు చెల్లిస్తే వారు ఆబిడ్‌రోడ్డు నాంపల్లివరకు వీరిలో పయనించవచ్చు లోయిర్ పల్లి, లాలాగూడా మార్గాలలోకూడ అదనముగా బస్సులు వేయబడతాయి

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో దీనిలో జరగాల్సిన అభ్యుదయ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రు 3.5 కోట్లు కేటాయించింది. నిధికి కేంద్రం రు. 1.2 కోట్లు యీ ప్రణాళికకాలంలో తనవంతుగా యిచ్చి సంస్థతలపెట్టి ప్రగతి కార్యకలాపాలకు దోహదం చేస్తుంది. ఈ మొత్తాలకు తోడుగా అవకాశాలను బట్టి సంస్థ 2 నుంచి 3 కోట్ల రుపాయల వరకు వెచ్చించ నిశ్చయించింది ఈ విస్తృత కార్యక్రమానికి ప్రణాళికా కాలంలో 7 నుంచి 8కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఈ సంవత్సరం మొదటి రోజున గుంటూరు జిల్లాలోని బస్సు మార్గాలను కైవసం చేసుకోవటం మొదలు పెట్టింది. 1958-59లో 532 నుంచి 679కి బస్సుల సంఖ్య పెంచగలిగినది.

ప్రొఫెసరు హార్డేన్ నిరశనదీక్ష

కలకత్తా, జన 18

కలకత్తాలోని యు. ఎస్. ఐ ఎస్. వారు తమపట్ల సౌజన్య రహితంగా ప్రవర్తించినందుకు ప్రఖ్యాత బ్రిటిష్ సైంటిస్టు ప్రొఫెసర్ జె. బి. ఎస్. హార్డేన్ నిన్న నిరశనదీక్ష ప్రారంభించారు వీరు వారంరోజుల పాటు ఈ దీక్షను కొనసాగిస్తారు.

నాల్గవ క్రికెట్ టెస్టు డ్రా

మద్రాస్, జనవరి 18

ఇంతక్రితపు మూడు ఆటలకువలెనే ఇండియా పాకిస్థాన్‌లమధ్య జరిగిన నాల్గవ టెస్టు మ్యాచి గూడా నేడు డ్రాగా అంతమైనది.

ఈఫైనల్ డ్రాలో పాకిస్థాన్ 2వ ఇన్నింగ్స్‌లో ఎట్టివికెట్లనష్టంలేకుండా 59 పరుగులు చేసింది. ఇమ్తియాజ్ అహ్మద్ 20 (ఔట్ కాలేదు) సయ్యద్ అహ్మద్ 38 (ఔట్ కాలేదు) పరుగులు చేశారు ఎక్‌స్ట్రాలు ఒకటి.

తుది స్కోరు:-

పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో-449 పరుగులు 8 వికెట్లకు.

ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో-519 పరుగులు 9 వికెట్లకు.

పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్‌లో-59 పరుగులు వికెట్ల నష్టంలేదు.

బెల్గాంలో హర్తాళ్

మృతవీరులకు పుష్పాంజలి

బెల్గాం, జన 18

బెల్గాం తదితర మహారాష్ట్ర భాష మాట్లాడే ప్రాంతాలు మైసూరు రాష్ట్రంలో కలిపినందుకు నిరసనగా 1966 జనవరి 17న జరిగిన ఊరేగింపు సందర్భంలో సాగిన పోలీసు కాల్పులలో అసువులు బాసిన నలుగురు మృతవీరుల సంస్మరణార్థం నిన్న యిక్కడ పూర్తిగా హర్తాళ్ చేయబడింది.

ప్రజలు గుంపులుగా, ప్రాణాలు కోల్పోయిన వారి సమాధులవద్దకు వెళ్ళి భక్తిపురస్సరంగా పుష్పాంజలి సమర్పించారు.

తెలంగాణా ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధి

మూడవ ప్రణాళిక తొలి సంవత్సరం రు.2కోట్ల కేటాయింపునకు ఆలోచన

హైదరాబాద్, జనవరి 18

తెలంగాణాప్రాంతపు పారిశ్రామికాభివృద్ధికిగాను మూడవ పరిణాళికయొక్క తొలిసంవత్సరం 1961-62కై రూ. 2కోట్ల కేటాయించే అవకాశాల రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ మొత్తం విద్యుచ్ఛక్తి మరియు పరిశ్రమలకై వినియోగింపదలుస్తున్నది.

ఈ ప్రతిపాదన ఆమోదింపబడిన మూడవప్రణాళికలో తొలిసంవత్సరానికై రూ. 53 కోట్లు ప్రత్యేకింపబడగలదు. ప్రణాళికయొక్క తొలి సంవత్సరం ఎక్కువగా డబ్బు సేకరించే అవకాశాలుండనని ఆయా రాష్ట్రాల మూడవ ప్రణాళికలో 14న్నర లేక 15న్నరశాతం మాత్రమే తొలిసంవత్సరానికి కేటాయించాలని జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించినదని తెలుస్తున్నది. ఈ ప్రాతిపదికపై 3వపరిణాళిక తొలిసంవత్సరానికి కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రూ. 29 కోట్లు ఇవ్వగలదు. కావున వచ్చే ఆర్థిక సంవత్సరం రూ. 51 కోట్ల ఖర్చుకు అవకాశంకలదు.

కోర్టులో హరిదాస్ ముంద్రా హాజరు

లక్నో, జనవరి 18

కలకత్తా పారిశ్రామిక వేత్త హరిదాస్ ముంద్రా అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచి జడ్జి నిగమ్‌కు తనకు తానుగా అప్పగించుకొన్నాడు. ముంద్రాకొరకు పోలీసులు గాలిస్తూ ఉండిరి. ముంద్రా పోలీస్ కస్టడీలో నికి తీసుకోబడి లక్నోడిస్ట్రిక్టు జైలుకు పంపబడినాడు.

'కాలనీ' యే 'ఉదయనగర్'

కార్యదర్శి వివరణ

హైదరాబాదు, జనవరి 18

మలక్‌పేటలో పురపాలక సంఘం నిర్మించిన స్వల్పాదాయ గృహాల ప్రాంతాన్ని మాత్రమే "ఉదయనగర్"గా పేరు పెట్టాలని తీర్మానించబడింది. ఈ ప్రాంతం కేవలం పరిమితమైనది. పూర్తిగా మలక్‌పేటను పేరు మార్చాలని నిర్ణయించలేదని సంస్థ కార్యదర్శి వెల్లడించారు.

సరిహద్దుల దురాక్రమణ

చైనా - పాకిస్తాన్‌లకు భారత ప్రభుత్వ వ్యతిరేకత

న్యూఢిల్లీ, జన 18

చైనా-పాకిస్తాన్ దేశాలు భారత సరిహద్దు ప్రాంతములను ఆక్రమించుకున్న విషయమై భారత ప్రభుత్వం ఆ రెండు దేశాలకు తీవ్ర వ్యతిరేకతను తెలియజేయగలదని తెలియుచున్నది.

ఈ మధ్య చైనా - భారత అధికారుల మధ్య రంగూన్‌లో జరిగిన సరిహద్దు వివాద చర్చలలో కాశ్మీర్ సరిహద్దు ప్రసక్తిని చైనీయులు తేనే లేదట.

పై అసమ్మతిని తెలియజేయాలని నేడు మంత్రి మండలి తీర్మానించింది.

ప్రిన్సిపాల్ శ్రీకోటేశ్వరన్‌కు అభినందనోత్సవ ఏర్పాట్లు

సికింద్రాబాదు, జనవరి 13

మహబూబ్ కాలేజి హైస్కూలు పాత విద్యార్థులు కోటేశ్వరన్ అభినందనోత్సవ సంఘాన్ని యిటీవల యేర్పాటుచేసి దానికి శ్రీ ఎ. సత్యనారాయణను సమావేశకర్తగా నియమించారు. ఆసంఘంలో శ్రీ పాచ్. కె. రాజగోపాలశర్మ, శ్రీ పి.ఎస్. రామచంద్రరావులు సభ్యులుగా నియమితులయ్యారు.

పాఠశాల ప్రధాన అధ్యాపకులుగా 17 యేండ్లు వ్యవహరించి గత ఆగస్టు 15 న పదవీ విరమణచేసిన శ్రీ యం. ఎస్. కోటేశ్వరన్ యొక్క సేవా నిరతిని, సంస్థయందు, విద్యార్థులపట్ల చూపిన శ్రద్ధ ఆసక్తులను, అభినందించే ఉద్దేశ్యంతో పాతవిద్యార్థులసంఘాన్ని నెలకొల్పారు. అభినందనోత్సవం నాటికి సంఘసభ్యులు ఒక సంచికను ప్రచురించడానికి దానికి కావలసిన ఏర్పాటుచేయుటకు ఒక ఉపసంఘాన్ని నియమించ నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఇండియా. పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దు

ఫిరోజ్‌పూర్, జన 18

ఇండియా-పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దులో 126మైళ్ళ పొడవున ఫిరోజ్‌పూర్ జిల్లావద్ద ప్రాంతాల మార్పిడి కార్యక్రమము ముగిసినది. ఇక్కడ ఉభయదేశాల సరిహద్దు ప్రదేశాల మార్పిడివల్ల 7 వేల ప్రజలపై ప్రభావము పడుతున్నది.

ఇండియా చైనా సరిహద్దు వివాద ప్రస్తుత స్థితి

విలేఖరుల గోష్ఠిలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అభిభాషణ

చైనా ప్రధానితో కలిసి చర్చించు అవకాశాలేవీ కనిపించుటలేదు

న్యూఢిల్లీ, జన 18

భవిష్యత్తులో చైనాప్రధాని చౌ-ఎన్-లైతో తాను కలియు అవకాశాలేవీ కనిపించటంలేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుచూ తెలిపారు.

ఈ మధ్య చైనాతో అధికారరీత్యా జరిగిన సంప్రదింపులలో చైనీయులు భూటాన్-సిక్కిం సరిహద్దు విషయంగాని, ప్రస్తుతం పాకిస్తాన్ ఆక్రమణలోనున్న అజాద్ కాశ్మీర్ సరిహద్దువిషయంగానిభారత దేశంతో చర్చించుటకు ఆసక్తత ప్రదర్శించలేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

"అజాద్ కాశ్మీర్ సరిహద్దు విషయము పాకిస్తాన్ - చైనాతో సంప్రదించు యత్నము భారతదేశాన్ని చికాకు పరచినమాట అబద్ధము. కాని కొంతబాధ మాత్రముకలిగినదనుటలో సందేహము లేదు" అని శ్రీ నెహ్రూ చెప్పారు.

లావోస్ విషయము ప్రస్తావిస్తూ లావోస్‌కుపరిశీలక బృందము పోవాలనువిషయమునకుభారతదేశమువ్యతిరేకమని, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ సమావేశమును భారతదేశము కాంక్షించిందని అయితే యీ విషయములో భారతదేశము ఇతర రెండు దేశాల అభిప్రాయాలకు యెదురు చూడదని తనంతకు తానుకూడ యేమి కల్పించుకోదని శ్రీ నెహ్రూ అన్నారు.

లావోస్ విషయమై విస్తృతచర్చా సమావేశము నేర్పాటు చేయాలని కాంబోడియా చేసిన ప్రతిపాదనను భారతదేశం బలపరచిందని ఈలోగా యుద్ధము నాపుటకు పరిస్థితులు విషమించకుండుటకు ఏమైనా చేయాలని, కనుకనే అంతర్జాతీయ సంఘము అచటికి పోవాలని, ఆతర్వాత సమావేశము నేర్పాటు చేయాలా? లేదా అనునది ఆలోచించవచ్చునని నెహ్రూ విలేఖరులకు తెలిపారు.

ప్రభుత్వ సమస్యాలను బయలుపరచిన విషయం ప్రస్తావిస్తూ కొందరు చిన్న అధికారులు, గుమస్తాలు తదితరులు ఇందుసంబంధము కలిగియున్నారని, దౌత్యకార్యాలయాలందలిచిన్న అధికారులు కూడ కొందరు యీ కుట్రలో భాగస్వాములని ప్రధాని చెప్పారు. కాని ఆ దౌత్యకార్యాలయాలేవో తెలుపుటకు వారు నిరాకరించారు. ప్రభుత్వరహస్యాలను బయలుపెట్టు కుట్రలో పాల్గొన్న విదేశీయులు ఆయా దేశాలువిలీపించుకున్నాయని, భారతదేశమునకు చెందిన వారిపై తగుచర్య తీసికోబడుచున్నదని ఆయన అన్నారు.

బయలు పెట్టబడిన రహస్యాలు యేమంత ముఖ్యమైనవి కావనికూడ శ్రీ నెహ్రూ తెలిపారు.

భారత, పాకిస్తాన్‌ల నేరు నైలు మార్గం విషయము ప్రభుత్వమింకా పరిశీలించాల్సి యుంది. ఇరు పక్షాలకు చెందిన అధికారులు చేసిన ప్రతిపాదనలు, వివిధ వ్యతిరేకతలు పరిశీలింపబడగలవని ప్రధానమంత్రి అన్నారు.

బ్రిటిష్ మహారాణి రాక సందర్భముగా భారత ప్రభుత్వము మితిలేని ఖర్చు చేయుచున్నదను విషయాన్ని శ్రీ నెహ్రూ ఖండించారు. ఈవిషయములో అధికారులు యెంతో చేయాలని తలంచినా తాను వ్యయాన్ని తగ్గించాలని ప్రయత్నించినట్లు శ్రీ నెహ్రూ తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు యీ మధ్య భావనగర్ అధ్యక్షోపన్యాసములో నెహ్రూ తప్ప 10 సంవత్సరాలు అధికారం నిర్వహించిన కాంగ్రెస్ వారు గద్దెదిగాలని చేసిన సలహాపై విలేఖరులు శ్రీ నెహ్రూ దృష్టికి తేగా అధ్యక్షులు చేసిన వివిధ సలహాలను గూర్చి నేను చర్చించలేను. వాటిని వాటి పరిస్థితులలోనే పరిశీలించాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

నదీజలాల పంపిణీ నిష్పాక్షికంగానే జరిగింది

మిగులుజలం లభిస్తే పొరుగురాష్ట్రాలకు ఇవ్వ సిద్ధమేనని మంత్రి శ్రీ అల్లూరి ప్రకటన

ఏలూరు, జనవరి 18

1951 సంవత్సరపు నదీజలాల ఒప్పందంక్రింద శ్రీశైలం, నాగార్జునసాగర్ పోచంపాడు, రామపాదసాగర్ ప్రాజెక్టులకు పోను ఇతర నీరు మిగిలి ఉండేపక్షంలో దానిని ఇతర రాష్ట్రాలకు ఇచ్చేవిషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచింపగలదని ఇక్కడ రాష్ట్ర పి డబ్ల్యు డి.మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు నిన్న తెలిపారు.

పొరుగు రాష్ట్రాల అభివృద్ధిని సంతోషాన్ని గూడా మనం కాంక్షిస్తున్నామని మనం వాని అభివృద్ధిని అడ్డుకొనదలవడం లేదని శ్రీఅల్లూరి స్పష్టంచేశారు.

1951 ఒప్పందంక్రింద మనకులభించే నీరు మనం చేపట్టే ప్రాజెక్టులకు మన అవసరాలకే పరిమితంగా ఉన్నాయని మనలవసరాలకు పోను మిగిలేనీరును సముద్రంపాలు చేయడాన్ని ఎందుకు కాంక్షిస్తామని అన్నారుపీరు. 1951 ఒప్పందం సాంకేతికనిపుణులచే సిద్ధం చేయబడినదేనని వారికిఎట్టి ప్రాంతీయ ప్రయోజనాలులేవని అప్పుడు ఆంధ్రప్రాంతం పక్షాన భక్తవత్సలం మైసూరాబాద్ ప్రభుత్వంపక్షాన ఎం. కె. వెల్లోడి, మైసూర్ యార్ జంగ్ ప్రాతినిధ్యం వహించారని ఈకమిటీకి అధ్యక్షతవహించింది భోస్లా అని తెలిపారు. నదీజలాల పంపిణీ చాలా నిష్పాక్షికంగా జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరిపై ప్రాజెక్టును వదలుకోలేదని రామపాదసాగరానికి ఇదివరకు ఉద్దేశించినస్థలాన్ని సాంకేతిక కారణాలవల్లమార్చవలసివస్తున్నదన్నారు.

నెహ్రూ విదేశాల పర్యటన

ఈసంవత్సరం వేసవిలో

న్యూఢిల్లీ, జనవరి 18

మార్చి మాసారంభమున లండన్‌లో జరుగనున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశానంతరం అప్పుడే పార్లమెంటు సమావేశాలు ఉంటాయి. కనుక తాను ఇతర విదేశములను దర్శించదలవలేదని, విదేశాల దర్శన పార్లమెంటు సమావేశాల అనంతరం వేసవిలో నేనని శ్రీ నెహ్రూ నేడు విలేఖరులకు తెలిపారు.

మద్రాస్ మోటార్ శకటాల సవరణచట్టం

చెల్లనేరదని ఆంధ్రహైకోర్టుతీర్పు

హైదరాబాద్, జనవరి 18

మద్రాస్ మోటార్ శకటాల (ప్రయాణీకులు సామానుపైపన్ను) సవరణచట్టం రాజ్యాంగ విరుద్ధంగాఉన్నదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నిన్న తీర్పుఇచ్చింది.

జస్టిస్ ఎమ్.ఎస్. రామచంద్రరావు ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రారెడ్డిగారలతో కూడుకున్న డివిజన్ బెంచి మోటార్ ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు ఈచట్టాన్ని సవాల్ చేస్తూ పెట్టుకున్న 52 రిట్ దరఖాస్తుల పరిశీలించి ఈతీర్పు ఇచ్చినది. ఆంధ్రప్రాంతంలో అమలులోగల మద్రాస్ మోటార్ శకటాల సవరణ చట్టాన్ని ఈమధ్యనే రాష్ట్ర ఉభయ శాసనసభలు ఆమోదించినవి.

దేశభాషగా ఇంగ్లీషు: అన్ని భాషలకు రోమన్ లిపి

డా॥ సుబ్బరాయన్ సూచన

గ్వాలియర్, జనవరి 18

"సామ్యావాదసమాజస్థాపనకు పబ్లిక్ పాఠశాలలందు ప్రావీణ్యతగల వారే కాక సత్శీలముగల ఉపాధ్యాయులు ప్రముఖ స్థానము కలిగియుండాలని, ప్రజాస్వామ్య నాయకత్వమునకు శిక్షణనిచ్చు పబ్లిక్ పాఠశాలలందు ప్రజాస్వామ్య విరుద్ధ విషయాలేవీ లేవని ఇచట భారతదేశమందలి పబ్లిక్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 3 రోజుల సమావేశము నారంభిస్తూ కేంద్ర రవాణా మంత్రి డా॥ సుబ్బరాయన్ అన్నారు.

భారతదేశమందలి అన్ని భాషలందు ప్రావీణ్యత గడించుట దుష్కరము కనుక అందరికి అనువైన భాష ఒకటి యుండాలి. ఇంగ్లీషు అట్టిభాష అనుటలో సందేహములేదని డా॥సుబ్బరాయన్ ప్రకటించారు.

భారత దేశ భాషలన్నిటికి ఒక సాధారణ లిపి ఉంటే మంచిది. దానికై దేవనాగరి లిపి ఆమోదయోగ్యం కాకుంటే రోమన్ లిపి సమసరించిన బాగుంటుందని డా॥ సుబ్బరాయన్ సూచించారు.

అంతకు ముందు సింధియా పాఠశాల విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ మనము వివిధ రంగాలలో మిక్కిలి అభివృద్ధి సాధించినప్పటికి అవిద్యా నిర్మూలనకై చేయవలసింది చాలా యుందని డా॥సుబ్బరాయన్ చెప్పారు.

కాశ్మీర్ భారత భూభాగమే

ఇందేమాత్రం సమస్యలేదని

శ్రీ కరన్‌సింగ్ స్పష్టీకరణ

బొంబాయి, జన 18

భారత-కాశ్మీర్ సంబంధాలు సక్రమముగా యున్నవని, ఆ విషయంలో అనుమానమునకు తావేలేదని జమ్మూ-కాశ్మీర్ యువరాజు కరన్‌సింగ్ నేడిచట విలేఖరులకు చెప్పారు.

పాకిస్తాన్ విదేశీయాంగ మంత్రి శ్రీ మంజూర్ ఖాదర్ యీ మధ్య చైనా-పాకిస్తాన్ సరిహద్దు గుర్తింపునకు చైనా ప్రభుత్వం సమ్మతించిందని ప్రకటించారని, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగమును కూడ పాకిస్తాన్ భూభాగంగా చైనా గుర్తించనున్నట్లు కొందరు భావిస్తున్నారని విలేఖరులు యువరాజుకు తెలుపగా ఆ విషయ తనకితవరకే తెలుసని. కాశ్మీర్ భారతదేశ భాగంగా సర్వ విదితమని ఆయన చెప్పారు.

మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగాపెట్టి చదువు అభ్యాసముగలవారైన లేక అధికముగా వంగి వ్రాయువారైనా మరియు దూరపు వస్తువులను కండ్లు చిట్లించి చూచువారైన లేక దీపమును దెబ్బతగాపెట్టి చదువు వ్రాయువారైన యీ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టిపిల్లలకు కాల్షియం లేక పాలు అధికంగా వాడండి మరియు వెంటనే ఏ నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ బోయాం:

డాక్టర్ ఖుర్షీద్

(నేత్ర పరీక్షకులు)

జనతా ఆప్టీషియన్

నిజాంపాహిరోడ్,

ఫోన్ నెం. 5141 హైదరాబాద్

స్త్రీలకు పర్దా యేర్పాటు కలదు.

కంటి అద్దాలు కొనువారి నుంచి ఫీసు తీసికొనబడదు.

శార్వరి సం॥ మాఘ శు॥ తదియ సా. 4.23 ధనిష్ఠ ఉ॥ 8-0 శతభిషం తె. 5-48 వ.వ. 2-33నుంచి 4-0వరకు (శాలివాహన శకము: 22-10-18-వ) 19-1-1961 గురువారము

"హీన ప్రజ్ఞుడ కార్యములైనవి నేనే తుదివగచునతుల ప్రజ్ఞాసానుమదారూఢుడు వగనూనడు దురిత మనువటితి కోడక యునికిన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 జనవరి 19

గురువారము

మిస్టర్ హఫీజ్ మహ్మద్ హెచ్చరిక

కేంద్ర మంత్రివర్గ సభ్యులు, సుప్రసిద్ధ జాతీయవాది యైన మిస్టర్ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహింగారు హైదరాబాదు నగరములో జరిగిన జమయతుల్-ఉలేమా సభలో ప్రసంగించుచు చేసిన ఉపన్యాసము గమనించదగి యున్నది. ఈయుపన్యాసములో వారు మత రాజకీయాలు పనికిరావని ఉద్ఘాటించి, ముస్లింలు మత ప్రాతిపదికగల రాజకీయ సంస్థలను నిర్వహించుట దేశానికి అరిష్టదాయకమని హెచ్చరించి యున్నారు. గడచిన సంవత్సరము హైదరాబాదు నగరములోను, తెలంగాణ ప్రాంతములోను జరిగిన కొన్ని సంఘటనలు గమనించినప్పుడు మిస్టర్ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహింగారు బాగుగా ఆలోచించియే యీ హెచ్చరిక గావించినారని వెల్లడియగుచున్నది. కొంత కాలము నుండి హైదరాబాదు నగరములో మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ తిరిగి తలయెత్తి ముస్లింలకు ప్రత్యేక రాజకీయ వేదికగా రూపొందుటకు యత్నించుచున్న సంగతి అందరికి తెలిసియే యున్నది. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు యిటీవల జరిగిన యెన్నికల సందర్భమున మజ్లిస్ సంస్థ మరొక పర్యాయము రాజకీయ రంగములో ప్రవేశించినది. ఈ యెన్నికల ఫలితాలు గమనించినప్పుడు నగరములో మత ప్రాతిపదికమీద ఆలోచించు రాజకీయ శక్తులు తగిన సంఖ్యలో నున్నవని వెల్లడియగుచున్నది. వాని యస్తిత్వము రాజధాని నగరానికేగాక మొత్తము రాష్ట్రానికిగూడ హానికరమని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ పరిస్థితులలో మిస్టర్ హఫీజ్ మహమ్మద్ చేసిన హెచ్చరిక యీ శక్తులకు కనువిప్పు కలుగజేయగలదని ఆశించుచున్నాను.

మిస్టర్ హఫీజ్ మహమ్మద్ ప్రసంగము జమయతుల్ ఉలేమా సంస్థ వేదిక నుండి జరుగుట సర్వవిధాల సముచితముగానున్నది. జమయతుల్ ఉలేమా సంస్థ భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రముఖ పాత్రను వహించి, జాతీయోద్యమమును బలపరచిన సత్యము సుప్రసిద్ధమైనది. దీర్ఘకాలము లైన మౌలానా సాహెబ్, బీహారు గవర్నర్ డాక్టర్ జాకిర్ హుసేన్ మొదలైన జాతీయ వాదులు, విద్వాంసులు యీ సంస్థయొక్క అభివృద్ధికి ప్రశంసనీయమైన కృషి గావించి యున్నారు. మన దేశములో సుత విద్వేష శక్తులు విజృంభించి, దేశ సమైక్యతకుగూడ ప్రమాదము కలిగించిన పరిస్థితులలో జమయతుల్ ఉలేమా ధైర్యముగా యీ శక్తులను యెదుర్కొని యుండెను. దేశానికి స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత రాజకీయ రంగము నుండి యీ సంఘము నిష్క్రమించి ఆర్థిక, వైజ్ఞానిక రంగాలలో కృషిజేయుటకు నిశ్చయించుకొన్నది. ఈ నిశ్చయము కొంతకాలము క్రింద కీర్తిశేషులైన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌గారి సమక్షముననే వారి సలహా ప్రకారమే జరిగియుండెను. మన దేశ చరిత్రలో జమయతుల్ ఉలేమా చరిత్ర ఒక ఉజ్వలమైన అధ్యాయము. ఇటువంటి జమయతుల్ ఉలేమా సంస్థ వేదిక నుండి మత విద్వేష శక్తులకు హెచ్చరిక జరుగుట సర్వవిధాల సమంజసముగా నున్నది.

పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో మజ్లిస్ ఇత్తెహాదుల్ముసల్మీన్ రజాకారు ఉద్యమమును నడిపించి, అరాజకమును వ్యాపింపజేసి, ధన, మాన, ప్రాణ భంగములను గావించి, విధ్వంసక చర్యలతో విచ్చలవిడిగా విజృంభించిన ఉదంతము అప్పటి హైదరాబాదు రాష్ట్రీయులందరికిని బాగుగా తెలిసియేయున్నది. ఇటువంటి సంస్థ తిరిగి తలయెత్తి, రాజకీయ రంగములో ప్రవేశించి దేశానికి హానికరముగా వ్యవహరించు పరిణామము యెంతమాత్రము కోరదగినది కాదు. ముస్లింలకు ప్రత్యేక రాజకీయ పక్షము కావలెనను వాదము దేశానికి ప్రమాదకరమైనది. ఈవిధమైన అభిప్రాయము కలిగియున్న వారు యింకను హైదరాబాదులో నున్నారని మునిసిపల్ కార్పొరేషన్ యెన్నికలు రుజువు చేసినవి. కావున నే మిస్టర్ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహింగారు చేసిన హెచ్చరికలో యీ శక్తులను గట్టిగా మందలించి యున్నారు. మజ్లిస్ భావాలు కలిగిన శక్తులకు యిప్పటికైనను జ్ఞానోదయము కలుగవలసి యుండును.

30 సంవత్సరాలలో ఔషధ ఉత్పత్తి జాతీయీకరణ

శ్రీ కర్మార్కర్ వెల్లడి

పూనా, జనవరి 18

దేశ ప్రజలందరికి సమాన వైద్య సౌకర్యాలు కలిగించు ఒక ఆరోగ్య విధానమును గూర్చి తాను సంకల్పిస్తున్నట్లుగా కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ నేడిచట చెప్పారు.

ఇచటికి 13 మైళ్ళ దూరాన పింప్రీలో హిందూస్తాన్ అంటిబయాటిక్స్ కంట్రోల్ సంస్థభవనమును ప్రారంభిస్తూ వచ్చే 30 సంవత్సరాలలో ఔషధాల ఉత్పత్తి జాతీయం చేయబడుతుందని, అది జరిగిన ఉత్పత్తి వ్యయమునకు సమానమగు విలువకే ఔషధాలు ప్రజలకు లభించగలవని, వాటిని వీలయినంత చవుక ధరకు ప్రజలకు లభింపచేయాలని. ప్రభుత్వము ఉత్పత్తిచేయు ఔషధాలకువలెనే ప్రైవేటు సంస్థలు కూడ ధరకు విక్రయించాలని శ్రీకర్మార్కర్ కోరారు.

దాల్మియా అపీల్ చేసుకొనుటకు సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, జన 18

ఫీమా కంపెనీ నిధుల విషయంలో సేఠ్ రామకృష్ణ దాల్మియాకు 2వేల్ల శిక్షను ధ్రువపరుస్తూ పంజాబ్ హైకోర్టు జారీచేసిన తీర్పుపై అపీలు చేసుకొనుటకు సుప్రీంకోర్టు నిన్న అనుమతించింది.

దేశప్రజలుయోగవిద్య నభ్యసించాలి

మహారాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

లోనౌల, జన 18

ఈదేశంలోని ప్రజలు యెక్కువగా యోగసాధనచేసి తద్వారా వారు పూర్తిగా పునీతులు కావాలని మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ విజ్ఞప్తి చేశారు.

పరస్పర సహకారముతో శరీరములోని ప్రతి అంగము ముఖ్యముగా గుండె, మెదడు అభివృద్ధి చెందడానికి యోగాభ్యాసం మానవునికి దోహదకారికాగలదని ఆయన పేర్కొన్నారు.

గవర్నరు పరమహంస మాధవదాస్‌జీ మహారాజు స్మారకోపన్యాసాలను ప్రారంభిస్తూ యింకా యిలా అన్నారు:

గురుపాదులు శ్రీ కువలయానంద స్వామి లోనౌలలో కైవల్యధామ ఆశ్రమం నెలకొల్పారు. అమధావన్ యోగమందిర సమితిని స్థాపించారాయన. 1924 లో యీ ఆశ్రమము పూనా - బొంబాయి రోడ్డు ప్రక్క, లోనౌల దగ్గర బొంబాయికి 60 మైళ్లదూరంలోను, నూరు యకరాల స్థలంలో నెలకొల్పబడింది.

ఆశ్రమం ఆధ్వర్యాన బొంబాయిలోను రాజ్‌కోటలోను రెండుఆరోగ్య కేంద్రాలు నిర్వహించబడుచున్నవి. శాస్త్రీయసమితి వైజ్ఞానిక శాస్త్రపరిశోధన శాఖ, వేదాంత వాఙ్మయ పరిశోధన సంస్థ వైద్యశాస్త్ర పరిశోధన విభాగం యోగ సాంస్కృతిక విషయాలను బోధించు కళాశాల నిర్వహిస్తున్నది.

1. 5 లక్షల ఖర్చుతో వైద్యశాల భవనం నిర్మించటం పూర్తి అయింది. యిది వైద్య శాఖకు కేటాయించబడుతుంది. ఆశ్రమ సమితి నిర్వాహకులు శాస్త్రీయపద్ధతులలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజల ఆదరాభిమానాలు సహకారం పొందుటకు అర్హతను కలిగివున్నవి యీ సంస్థలు అనిగవర్నర్ అక్కడసాగుతున్నకృషిని ప్రశంసించారు స్వర్గీయమహారాజ్‌కువలయానందకు, వారి కృషికి శ్రీ శాస్త్రీకళ జోహార్లర్పించారు.

గవర్నరు తర్వాత శాస్త్రీయ పరిశోధనశాఖలో వున్న ప్రాచీన యోగసాధన వివరాలను అందరు సంబంధించిన పరికరాలను తిలకించారు. సమాధి దశలో ఉండే శరీరంలోని వివిధభాగాలను గ్రంథాలయాన్ని అక్కడ జరిగే పరిశోధన కార్యక్రమాన్ని గమనించారు.

యోగసాధనకు సంబంధించిన వివరాలందచేయు నిమిత్తమును రూపొందించడానికి ఆశ్రమం తీసుకుంటున్న శ్రద్ధాసక్తులను ప్రస్తుతించారు.

నెల్లూరు జిల్లాలో వరిపంటకు తెవులు

హైదరాబాదు, జనవరి 18

పైకిప్రాకే కొరుకుడు పురుగువల్ల వచ్చే తెవులు మూలముగా వరిపొలాలకు విపరీతమయినహాని సంభవిస్తుంది. పురుగుకొరుకుడు వలన ధాన్యంబాగా రాలిపోతుంది.

నవంబరు మాసంలో విపరీతముగా వర్షాలుకురిసిన ప్రాంతాలలోనూ, వరదనీటిలో మునిగిన ప్రదేశాలలోను వరిపైరుకు సాధారణంగా ఈ తెవులు వస్తుంటుంది.

నెల్లూరు, కొవ్వూరు, కావలి,ఆత్మకూరు, గూడూరు తాలూకాలలో 1960 డిసెంబరు మూడవ వారంలో సుమారు 2,000 ఎకరాల మేరలో మొలగొలుకులు వరిపైరుకు స్వల్పముగా యీ తెవులు పట్టినది. ఈ మొత్తం విస్తీర్ణంలో బి. హెచ్. సి. 10 శాతం పొడిని చల్లడంద్వారా, తెవులు నివారణకు వ్యవసాయశాఖ సన్నాహచర్యలు గయికొన్నది. ఈ రోగం నిర్మూలనకు యీ పొడి దివ్యంగా పనిచేస్తుంది. బాపట్లలోని ప్లాంట్ ప్రొటెక్షన్ వింగు కూడా, యీ ప్రాంతానికి రప్పించబడి జాడ్యనిరోధక పనులకు ఉపయోగింపబడుతున్నది.

జిల్లాలో మరెక్కడయినఈజాడ్యం తిరిగి పొడసూపినట్లయితే రక్షణమే నిర్మూలన చర్యలు తీసుకోవడానికి వీలుగా ఇక్కడ బి. హెచ్. సి. 10 శాతం పొడి నిలువచేసి ఉంచబడింది ఇప్పుడు తెవులు పరిస్థితి బాగా అదుపులోనికి వచ్చింది.

హిందీభాషను ఒక భాండాగారముగా భావించాలి

డా. ప్రసాద్ విజ్ఞప్తి

ఆగ్రా, జనవరి 18

హిందీ భారతీయ భాషలన్నిటి నుండి కొన్ని విషయాలయినా సంలీనంచేసికొనుకున్న దానిని దేశభాషగా అంగీకరించబడుటకు వీలుండదని నేడిచట మున్సిఇన్‌స్టిట్యూటు నందు బహుభాషా పాఠశాల సదస్సు అంతిమోత్సవంలో ప్రసంగిస్తూ డా॥ రాజేంద్రప్రసాద్ అన్నారు.

హిందీభాష తెలిసిన ప్రతి యొకరు దానిని భారతీయభాషల భాండాగారముగా భావించి ఇతర భాషల నుండి వీలయినన్ని విషయాలను అందుచేర్పుటకు యత్నించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో ప్రజారోగ్యం

హైదరాబాదు, జన 18

రాష్ట్రంలో 1960 నవంబర్‌లో స్వల్పంగా కలరా వ్యాధి సోకింది. మొత్తం 57 మందికి ఈ వ్యాధి సోకగా వారిలో 39మంది మరణించారు. శ్రీకాకుళం జిల్లాలో వ్యాధి ఉధృతంగా వ్యాపించింది. ఈ ఒక్కజిల్లాలోనే 46 మందికి కలరారాగా 26 మంది చనిపోయారు. ఆంధ్రప్రాంతంలో దాదాపు అన్ని జిల్లాలలోను చదురు వాటుగా మశూచికం సోకింది. మొత్తం 185 మందికి ఈవ్యాధిరాగా 48 మంది మరణించారు. ఐతే వ్యాధితీవ్రతల గతనెలకంటే తక్కువేనని చెప్పవచ్చు. ప్రజారోగ్యశాఖ సిబ్బంది వ్యాధి నివారణకు చర్యలన్నీ గయికొన్నారు. ఈనెలలో వీరు 9817 మందికి కలరా నిరోధక టీకాలు, 7871 మందికి ప్రాథమిక టీకాలు, 74694 మందికి రెండవసారి టీకాలు వేశారు.

బి.సి.జి. రెండవదఫా బి.సి.జి టీకాలు వేసే కార్యక్రమం అయిదు మండలాలలోనూ ఇప్పుడు కొనసాగుతున్నది. గత నెలలో యీపని చేపట్టబడింది. ఈనెలలో బి.సి.జి టీకాలు వేయబడినవారి సంఖ్యావివరాలు:-

ప్రాథమిక పరీక్ష 2,50,212... ముగింపు పరీక్ష 2,02,21... టీకాలు వేయబడినవారు 81,0024 జనబాహుళ్యానికి టీకాలు వేయడంతో పాటు హైదరాబాద్, సికిందరాబాదు నగరాలలోని ఆసుపత్రులలో కొత్తగాజన్మించిన శిశువులకు, తల్లులకు, పాఠశాలలలోని పిల్లలకుకూడాటీకాలువేసేకార్యక్రమం కొనసాగింపబడుతున్నది.

ఆహార పరిశీలన:- నవంబర్‌లో వరంగల్‌లోని ప్రాంతీయ న్యూట్రిషన్ ఆఫీసరు మచిలీపట్నం ప్రాంతంలో కొన్ని ప్రత్యేక పరిశీలనలు జరిపారు.

కుటుంబ నియంత్రణ:- రాష్ట్రంలో నవంబరు ఆఖరునాటికి గ్రామాలలో 164 పట్టణాలలో 44 కుటుంబ నియంత్రణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ నెలలో మొత్తం 18327 మందికి కుటుంబ నియంత్రణ విషయాలు బోధింపబడినవి. వారిలో 9981మందికి వివిధ కుటుంబనియంత్రణ పద్ధతుల అవలంబించే విషయంలో సలహాలు ఇవ్వబడ్డాయి.

జౌళిపరిశ్రమ కార్మికుల వేతనములు

ఐదురూపాయల హెచ్చింపునకు సిఫారసు

కొత్తఢిల్లీ, జన 18

భారతప్రభుత్వం జవుళి పరిశ్రమకై ఏర్పరచిన వేతన నిర్ణాయక బోర్డు ఈ పరిశ్రమ కార్మికుల వేతనాల హెచ్చింపునకు సిఫారసు చేసినది.

తాత్కాలిక సహాయంగా జనవరి నార్మ పరిశ్రమ కార్మికుల వేతనాలలో ఐదురూపాయల హెచ్చించాలని ఈ బోర్డు ఏకగ్రీవముగా తన నివేదికలో పేర్కొన్నదని తెలుస్తున్నది.

కరాంగ్‌లో విప్లవకారుల విజృంభణ

ఒక నాగ జాతివాని హత్య, రెండు ఇండ్లు దగ్ధం

ఇంఫాల్, జన 18

ఇచటికి 41 మైళ్ళ దూరాన్న ఇంఫాల్ - దిమాపూర్ రోడ్డుపై కరాంగ్‌లో జనవరి 14 న సాయుధులయిన నాగవ్యతిరేక విప్లవకారులు ఒక నాగ జాతివానిని చంపినట్లు అధికార రీత్యా ఇచటి కందిన సమాచారమును బట్టి తెలియుచున్నది కరాంగ్‌లో నాగజాతి వారికి చెందిన రెండు గృహాలు కూడ బూడిదపాలుచేయబడినట్లు ఆసమాచారములో యుండి. పోలీస్ యీ విషయములోపరిశోధనచేయుచున్నదట.

మణిపూర్ నందలి రాజకీయవాతావరణమును పరిశీలించుటకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడిచటికి వస్తున్నారు.

కచ్ ఇనాం రద్దుచట్టం

రాజపుత్రులను హీనస్థితికి తెచ్చిందని కచ్ మహారాజు వెల్లడి

రాజ్‌కోట్, జనవరి 18

కచ్ ఇనాం రద్దు చట్టమువలననష్టము కలుగుచున్న రాజపుత్రుల, ఇతర జమీందారుల భవిష్యత్ చర్యావిధానమును చర్చించుటకు అఖిల భారత క్షత్రియ మహాసభ కార్యనిర్వాహక వర్గము త్వరలోనే ఢిల్లీలో సమావేశం కానున్నట్లు కచ్ మహారాజు హిమ్మత్ సింగ్‌జీ నిన్న ఇచట విలేఖరులకు తెలిపారు.

ఈ చట్టమువలన గత 2 సంవత్సరాలలో కడుహీనస్థితికిపాలయిన రాజపుత్రులు, తదితర జమీందారులు అధికారులతో సహకరించగూడదనే విధానమును అనుసరిస్తున్నారు. ఈ విషయములో ఇంతవరకెన్ని రాయబారాలు జరిపినా ఫలితం శూన్యమైందని, అందుకే పై కార్యవర్గ సమావేశం యేర్పాటు చేయబడిందని ఆయన చెప్పారు.

యు.పి. ముఖ్యమంత్రితో విలేఖరుల గోష్ఠి

లక్నో, జనవరి 18

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను ఒక దారికి తీసుకురావాలనే సంకల్పంతో నిర్దుష్ట ప్రతిపాదనలు మాజీమంత్రి వర్గీయుల ముందు పరిశీలన నిమిత్తం పుంచబడ్డాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా విలేఖరులతో నిన్న యిక్కడ చెప్పారు.

పాత మంత్రి వర్గానికి చెందిన వారిలో కొందరిని తరమంత్రివర్గంలో చేరుమని, మిగిలిన వారిని సహకరించవలసిందని కోరానని ఆయనఅన్నారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం విషయంలో యేర్పడ్డ తగాదా తుదముట్టించడానికి యేమైనా నిర్దుష్టమైన ప్రతిపాదనలు చేయబడ్డాయా అని విలేఖరి ముఖ్యమంత్రిని అడిగిన ప్రశ్నకు తాను యెప్పుడూ ఒక సూచనను వారికి చేస్తున్నట్లున్నా, తిరిగియిప్పటి మంత్రి వర్గంలో చేరుమని అడగటానికి వారి వద్దకు వెళతానని ఆయన జవాబు చెప్పారు.

ఎప్పుడు యీ విషయంలో ప్రత్యర్థుల దగ్గర చొరవ తీసుకొని వ్యవహరిస్తారని విలేఖరి అడుగగా దానికి గుప్తా బదులుచెబుతూ దానినియిప్పుడే కొనసాగిస్తున్నట్లున్నారు, మాజీ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్‌ను ఎప్పుడు చూస్తారన్న దానికి వీలు చిక్కినప్పుడు ఆయనను కలుసు కొంటాను అంటేకాకుండా మిత్రులనందరిని చూస్తాను అని చెప్పి యీ రాత్రికి తమ మిత్రులు అందరిని కలుసుకోదలచుకున్నానని అన్నారు.

మంత్రి మండలిలో చేరబోయే మరొక సభ్యుని విషయం గురించి చెబుతూ తమ కృషి ముందుకు చురుకుగా సాగుతోందని యిది వరకే తెలిపానని గుర్తుచేస్తూ ప్రస్తుతం రాష్ట్ర గవర్నరు మూడురోజుల పాటు రాజధానిలో వుండరు, ఆయన తిరిగిరాగానే మరికొందరు సభ్యులు మంత్రి వర్గంలో చేరతారని ముఖ్యమంత్రి వివరించారు.

ఎల్లారెడ్డి డ్రైవర్ల యూనియన్

కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి, జనవరి 18

ఈమధ్య తాలూకా ఎల్లారెడ్డి లారీ డ్రైవర్ల యూనియన్ శ్రీ వెంకటరెడ్డి ఎం.ఎల్.ఏ. అధ్యక్షతన ప్రారంభోత్సవము జరిగినది. లారీ యూనియన్ సెక్రటరీ, జి. ప్రసాద్, సహాయ కార్యదర్శి ఏ. కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అజీజొద్దీన్ నిజామాబాద్‌గారు పాల్గొనిన సంఘ విషయములను తెలిపిరి. శ్రీ జి. భద్రయ్య గుప్త మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి పోశెట్టి యూత్ కాంగ్రెస్ కన్వీనర్, శ్రీ సయ్యద్ బిన్ ఉమర్ అడ్వొకేటు, శ్రీ మహ్మద్ ఇస్లంసాహెబ్ గారలు ఉపన్యసించిరి. ఇట్టిసమావేశమునకు డ్రైవర్లు క్లీనర్లు లారీ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదమొనర్చిరి. అధ్యక్షులుగా శ్రీ కిషన్ ఉపాధ్యక్షులుగా, ఎం. మొహినొద్దీన్ ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా రహీంభట్టిన్, కోశాధిపతిగా కిషన్, కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీయుతులు బాలయ్య, చంద్రయ్య, హమీద్, డేవిడ్ రాములు, అజీజుద్దీన్ ఇదే సమావేశంలో ఎన్నుకోబడినారు.

వ్యవసాయపు అన్ని మూలలకు ప్రాకాలి

అందరికి సమాన అవకాశాలు లభించాలని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 18

ప్రజలకు సమాన అవకాశాలకల్పించేదుకై మన జీవితాలలో ఆధునిక శక్తిని ప్రవేశపెట్టడానికి విద్య దేశపు అన్ని మూలలకు వ్యాపించాలని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

సమాన అవకాశాల కల్పనలో అన్నిటికన్నా ప్రధానమైనది, ముఖ్యమైనది అందరు విద్యనభ్యసించి బాగుపడడానికి అవకాశాలన్నికల్పించడమని ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించారు.

ఫ్రాన్స్‌చే మొట్టమొదటి ఉదజని బాంబు ప్రేల్పు

ప్యారిస్, జనవరి 18

అంతర్జాతీయ ఆక్షేపణలకు దీటుగా ఫ్రాన్స్ తనమొదటిఉదజని బాంబును ప్రేల్చినట్లు "సాయిర్" అది. ఒక ఫ్రాన్స్ పత్రిక నిన్నసూచించిన

గణతంత్ర దివస సైనికవిన్యాసం

హైదరాబాదు, జన 18

గణతంత్ర దివసము జనవరి 26 న సికింద్రాబాదు పరేడ్ మైదానములో సైనిక విన్యాసం ఉదయం 9 గంటలకు బదులు 8-45 గంటలకే ప్రారంభమగునని ప్రకటించబడింది.

ఎన్. సి. సి. ఉద్యమం

తగుప్రగతి సాధించిందని

శ్రీ మీనన్ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 18

ఎన్. సి. సి. ఇంతవరకు సాధించిన, సాధించుచున్న అభివృద్ధులను గూర్చి రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ రాష్ట్ర విద్యామంత్రులకు వివరించారు.

విద్యార్థులలో క్రమశిక్షణ నానాటికి క్షీణించుచున్నదని విద్యావేత్తలు విచారించుచున్న నేటిదినాలలో క్రమశిక్షణను, సంఘీభావమును, అత్యుజ్జ్వలనమును కలిగించుటకై ఎన్. సి. సి. శిక్షణ ఎంతయినా అవసరమని గత 10 సంవత్సరాలలో ఎన్. సి. సి. మిక్కిలి విస్తృతమైందని తెలుపుచు సైనికాధికార పదవులకయి ఎన్. సి. సి. అభ్యర్థులను తయారుచేయు పథకమును గూర్చి శ్రీ కృష్ణమీనన్ చెప్పారు. ఈ పథకం ప్రస్తుతం అలహాబాదులో పాల్గొంటుంది. ఇదేదని ఇతర రాష్ట్రాలు అలహాబాదును అనుసరించగలవని తానాశిస్తున్నానని శ్రీ మీనన్ అన్నారు.

జాతీయ యువక ఉద్యమ మయిన ఎన్. సి. సి. సాధించిన ప్రగతిని డా॥ శ్రీమాలి ప్రశంసించారు.

ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకార సంఘం

సికింద్రాబాదు, జన 18

చిరకాలమునుండి ఆంధ్రప్రదేశ్‌లో నున్న అన్ని రిజిస్టరు ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకార సంఘములకు ఒక కేంద్ర సహకార సంఘము ఏర్పాటు చేయుట ఎంతైనా అవసరమని అభిప్రాయ ముండుటవలన అట్టి కేంద్ర సంఘము నేర్పాటు చేయుటకు "కేంద్ర ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకార సంఘ ఆహ్వాన సంఘము" ఏర్పాటు చేయడమైనది.

శ్రీ వై.యస్.రావు ఎమ్.ఎల్.సి. ఆహ్వాన సంఘ అధ్యక్షులుగ, నారవరము భిక్షమయ్యకన్వీనర్‌గ, శ్రీయుతులు ఎస్. అనంతాచారి, బి. రంగయ్య (సికింద్రాబాదు), టి. అనంతాచారి (కొత్తపేట). కె. బ్రహ్మయ్య (కొంగర), ఎ రాజారాము (ఇబ్రాహింపట్నం). ఎమ్. నాగభూషణం (పెంబర్తి). యస్. యల్లయ్య (గద్వాల). పి. రాజారాము (సిద్దిపేట), నారాయణ(బిక్కనూరు), ఎమ్ సాయన్న (నిర్మల). కార్యవర్గ సభ్యులుగ నియమింపబడినారు.

జనవరి 19 న ఉదయము 10-30 గంటలకు సికింద్రాబాదు విశ్వకర్మ ఇత్తడి, రాగి పారిశ్రామిక సహకార సంఘ కార్యాలయములో ప్రథమ సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశములో చిత్తు నియమావళి మరియు సర్వసభ్య సమావేశ కార్యక్రమము ఏర్పాటు చేయుటకు ఉపసమితి నిర్ణయం చేయగలదు.

పూసల జాతి వైష్ణవ భక్త సంఘ కార్యవర్గం

హైదరాబాదు, జన 18

వెనుకబడిన జాతులలో ఒకటైన పూసలజాతికి చెందిన వైష్ణవ భక్త సంఘం (పూసల) రాష్ట్ర కమిటీవారు జనవరి 13 న శ్రీమాన్ పసులేటి హనుమయ్య అధ్యక్షతన సమావేశమై 1931 సంవత్సరము కొరకు అధ్యక్షులుగ శ్రీ నూతలగుంటి నారాయణను, ఉపాధ్యక్షులుగ శ్రీ సుంకరి మల్లయ్యను, ప్రధాన కార్యదర్శిగ శ్రీ కావేటి వీరేశలింగంను, సహాయ కార్యదర్శులుగ శ్రీ ఆవలని వెంకటేశంను, శ్రీ పొదిలె ప్రహ్లాద్‌లను, కోశాధిపతిగ శ్రీ పసులేటి వెంకన్నను, సలహాదారులుగ శ్రీయుతులు పసులేటి హనుమయ్య, ముద్రకోశ్ళ పాపయ్యదాస్‌లను, సభ్యులుగ శ్రీయుతులు చేర్మాగయ్య, కావేటి మైసన్న, గంట్ల రాజలింగం, పొదిలె వెంకన్న, మద్దిపోయిన నారాయణ, ఆవల వెంకటేశం, కావేటి వెంకటస్వామి, కావేటి అగయ్య, కావేటి చిన్న అగయ్య అను వారిని ఎన్నుకొనైనది

యిన్స్యూరెన్సు ఉద్యోగుల ఉరేగింపు

బహిరంగ సభ

హైదరాబాదు, జన 18

లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషన్‌కు చెందిన వివిధ

ఆకాశవాణి

హైద్రాబాదు- ఎ

శుక్రవారం జనవరి 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 డి. సరోజ 7-40 గాంధీకథ (విజయవాడ నుండి రిలే) 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-50 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడ నుండి రిలే) 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 ధోందూ శాస్త్రి కుష్తాపూర్ కర్: ఖయాల్ జౌన్‌పురి 1-50 తె.వా, 2-00 వీణ 2.10 ఉ-వా, 2 20 పాఠశాలలకు (ఉర్దూ), 2 50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3 45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 కులీ కుతుబ్ షా ఉర్స్ ఉత్సవ రేడియో సమీక్ష 7-00 తె-వా, 7-15 గాంధీ కథ (హిందీ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రాణి వ్యక్తిత్వం 9-45 యుగళ్ గాన్, 10.00 ధోందూశాస్త్రి కుష్తా పూర్ కర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8 45 ప్రసార సమాప్తి.

30.96మీ(9720 కిలోసై)

మ॥ 12 30 హైదరాబాద్ ఎ వలె, 1-00డి. సరోజ2-10 సంగీతగోష్ఠి2 50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 భక్తిమకరంద్: స్త్రీల పాటలు 9 30 హైద్రాబాద్ ఎ వలె, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-40 భక్తి రంజని, (హైద్రాబాద్ నుండి రిలే), 7-00 తె.వా, 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీ కథ- 8-00 అం-వా, 8-15 హిం.వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 అధికార్ల నరసింగరావు 1-30 లలిత సంగీతం 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3.30 ఫిల్మ్‌సంగీతం 3-45 మాధ్యమిక పాఠశాలలకు 4 15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-00 అం-వా, 9-15 త్యాగరాజకృతి సమామ్నాయం: 9-30 మహారాణి వ్యక్తిత్వం (ఢిల్లీనుండి రిలే). 9 45 నాలుగు దారులు, నాటిక 10-00 అధికార్ల నరసింగరావు 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

టెండర్ల ప్రకటన

(మేజ్ ఖానా కింగ్ కోఠీ ముబారక్ కు కావలసిన వస్తువుల సర్బరాహి)

మేజ్‌ఖాన నజిరీబాగ్‌కొరకు ఆహార వస్తువుల సరఫరా 1 వ ఏప్రిల్ 1961 నుండి తుది మార్చి 1961 వరకు టెండర్లు కోరబడుచున్నవి అవసర వస్తువుల పట్టికలు మరియు నిబంధనలు సరఫరాని అచ్చుపారములు, ఎక్రారునామాలు ఒక రూపాయి ఇచ్చి మేజ్‌ఖానా కార్యాలయమునుండి పొందవచ్చును. అవసరము గల వారు ధర్వాజ్ రకం సర్బరాయి నియమావళి ఫి (1) లో చేయబడిన ప్రకారం మోతెబరీ సర్దాఖత్ మేజ్‌ఖానా అవసర న్యాయ శాఖ కార్యాలయములో దాఖలుచేసి రసీదుపొంది యీ రసీదు మీ సరబరాహి టెండర్లతో జతపరచి రెండు నమూనాల యుక్తం సదర్ మహాసిబ్ ఇజ్లాస్, సదర్ మహాసిబ్ ప్రైవేట్ స్టేట్ లో టెండర్లు 6 వ ఫిబ్రవరి 1961 తేది వరకు 2-00 గంటలవరకు దాఖలు చేయవలెను. ఈ నమూనాలు సీసాలలో ఉండవలెను. టెండర్లు మంజూరి అగు గడవు పర్యంతము భద్రముగాఉండును, మొత్తము టెండర్లు 1961 ఫిబ్రవరి 8 వ తేదీ ఉదయము 11.00 గంటలకు దఫ్‌తర్, సదర్ మహాసిబ్, ప్రైవేట్ స్టేట్, మంజూరైన టెండర్ల కమిటి ఎదురుగా విప్పబడును. టెండర్లయొక్క మంజూరి నెల హెచ్చుతగ్గుల అధికారము పూర్తిగా కమిటీపై ఉండగలదు. తుదకు దీనిపై తగురీతిగా తెలియచేయునదేమనగా ప్రకటన ప్రకటించిన తరువాతనుండి టెండర్లు స్వీకరించ బడును. దీనికొరకు తుది గడవు 6 వ ఫిబ్రవరి 1961 వరకు 2-00 గంటల వరకు ఉండగలదు.

సం॥ రుక్నొద్దీన్ అహ్మద్,
సదర్ మహాసిబ్ ప్రైవేట్ స్టేట్.

రు. 1000/- బహుమతి

ఇప్పుడు మీరు విచారించనవసరములేదు. మీ సమస్యలు పరిపక్వమునకు వచ్చి కోరిన ప్రకారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ వేలికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన మనస్సుగల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు. ఎంతటి దూర ప్రదేశమునమున్న స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము వశీకరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుకొనుట మున్నగు విషయముల పరిష్కారమునకు తగియున్నది. మరియు మీ వ్యవహారములు, పరీక్ష, వ్యాపారము మున్నగు జీవిత సమస్యల విజయవంతముగాచేయు వరప్రసాది. దుష్టగ్రహములు తొలగిపోవును. అదృష్టము మిమ్ముల వరించి జీవితాంతము వరకు సుఖముగా వుంచును. ప్రశాంతత, పురోభివృద్ధికి తోడ్పడు యీ ఉంగరము వెల రు. 1/15- ప్రత్యేకమైనది రు. 3/- మరియు ప్రత్యేకశక్తి గలది రు. 3/15- ఇది విద్యుత్ మెరుపువంటిది. కోర్కెల నెరవేర్చని యెడల డబ్బు వాపసు.

MAHA LAXMI JOTISH ASHRAM (G. P.)
Adarsh Nagar, Azadpur- DELHI.

పారుడువ్యాధి నిర్మూలనపథకం

హైద్రాబాద్, జనవరి 18

1960 డిసెంబరు నెలలో నిజామాబాదు, మెదక్, హైద్రాబాదు జిల్లాలలో పారుడువ్యాధి నిర్మూలన పథకము అమలు పరచబడినది. ఈపథకానికి సంబంధించిన ప్రత్యేక దళాలవారు యీ మాసములో 131876 పశువులకు టీకాలు వేశారు. వీటితో కలుపుకొని ఇప్పటివరకు మొత్తము 3367618 పశువులకు టీకాలు వేయడము పూర్తయింది.

నిజామాబాదు జిల్లాలోని కామారెడ్డి తాలూకాలోనూ, మెదక్ జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట తాలూకాలలోనూ, తూర్పు, పశ్చిమ హైద్రాబాదు తాలూకాలలోనూ, హైద్రాబాదు నగరములోన పని ముగిసింది.

దీనితో ఆంధ్రప్రదేశ్ మొత్తములో ప్రధాన పథకము క్రింద పని సమాప్తమైంది.

వైద్యుల నమోదు చట్టం

హైద్రాబాద్, జనవరి 18

1956వ సంవత్సరపు ఆంధ్ర ఆయుర్వేద, హోమియోపతి వైద్యుల నమోదు చట్టము ఐదవ అధ్యాయములోని నిబంధనలు, 1961 అక్టోబరు 18వ తేదీనుంచి అమల్లోనికి వస్తాయని యీ చట్టము నిబంధనల క్రింద ప్రభుత్వము ప్రకటించింది.



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆదిలాబాదు జిల్లాపర్యటనలో కుంతల జలపాతాన్ని దర్శించినప్పటి చిత్రం.

నిజామాబాదు వార్తలు

దారి దొంగల అరెస్టు

(మా. వి.)

నిజామాబాదు, జన 18

నిజామాబాదు సమీపావున్న పెద్ద బొరిగామ దగ్గర యీ మధ్య శ్రీ హన్మాండ్లు అను వ్యాపారస్తునిపై బడి ఏడువందల రూపాయలు, ఒక్కతులం బంగారు గొలుసును తీసుకొన్నారు. వెంటనే నిజామాబాదు రూరల్ పోలీసుస్టేషన్‌కు తెలుపగా సబినస్పెక్టర్ శ్రీ నర్సింహారావు దొంగలను గట్టిగా గాలించి ముగ్గురిని అరెస్టు చేశారు. దోపిడిదొంగల పేర్లు ఎర్రోడు, భూమ, అబ్దుల్ రహమాన్ అని తెలుస్తున్నది.

బహుమతి ప్రదానం

నిజామాబాదులో జనవరి 12నుండి 15 వరకు పైటోర్నమెంటు ముగిసెను. 15 జనవరి సాయంత్రం బహిరంగసభ ఏర్పాటు జేసిరి. పై సభకు జిల్లాకలక్టర్ శ్రీ దిల్‌కుష్‌రాం, ఐ. ఏ. యస్. గారు అధ్యక్షత వహించిరి. పోటీలలో నెగ్గినవారికి శ్రీమతి మొహిణీ దిల్‌కుష్‌రామ్ బహుమతుల నొసంగారు.

మాణిక్ బండారులో చెరకు పంటకు నిప్పు

మాణిక్ బండారు గ్రామములో మూడున్నర ఎకరముల చెరకుపంటకు ఎవరో నిప్పు పెట్టినట్లు తెలుస్తున్నది. రూరల్ పోలీస్ స్టేషన్ సబినస్పెక్టరు నిప్పుపెట్టిన స్థలమునకు వెళ్ళి పంచనామ చేశారు. నేరస్తుని కొరకు గట్టిగా గాలించుచున్నారు.

కార్మిక వార్తలు

హైద్రాబాద్, జనవరి 18

రాష్ట్రములో 1960 అక్టోబరు నెలలో 10 ఫ్యాక్టరీలను కొత్తగా తెరిచారు. వీటిలో 117 మంది పనివారలకు ఉపాధి లభించింది. ఈ నెలలో నాలుగు సమ్మెలు జరిగాయి. 478 మంది పనివారలు వాటిలో పాల్గొన్నారు. ఫలితముగా 416 పని రోజుల నష్టము సంభవించింది. ఈమాసములో వస్త్ర పరిశ్రమలో నూటికి 10-95వంతుల మంది, ఇంజనీరింగ్ పరిశ్రమలో 10.89 వంతుల మంది, సిగ్రేటు పరిశ్రమలో 18.72 వంతుల మంది, సిమెంటు పరిశ్రమలో 7.4 వంతుల మంది, కాగితము పరిశ్రమలో 6.85 వంతుల మంది పనివారలు పనిలోనికి రాలేదు. ఈ కాలములో, 232 ప్రమాదాల విషయమై పారిశ్రామిక సంస్థలు తెలియ జరిచాయి. వాటిలో 5ప్రమాదాలు తీవ్రమైనవి. నష్టపరిహారము క్రింద రు. 59841ల మొత్తము చెల్లింపబడింది.

పాల సరఫరా

హైద్రాబాద్, జనవరి 18

పైలట్ పాలసరఫరా పథకము క్రింద, పాలపంపిణీకి ప్రభుత్వం పెట్టిన పరిమితి పూర్తయింది. కాబట్టి పాల పంపిణీ కేంద్రాలలో ఎక్కడ కూడా కొత్తగా కార్డులు జారీ చేయకుండా వుండడానికి నిశ్చయించబడింది. కనుక కొత్తగా కార్డులకు దరఖాస్తులు పెట్టవద్దని అందరికి విజ్ఞప్తి చేయబడుతున్నది.

పిల్లల సర్వవిధాల అభివృద్ధి

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సాధించాలని సలహా సంఘం సూచన

న్యూఢిల్లీ, జనవరి 18

పిల్లల సర్వవిధాల అభివృద్ధికై పథకాలను సిద్ధం చేయాల్సిన అవసరమును గొక్కిచెపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిణామకలందు యీ విషయమై అవకాశం కల్పించి పరస్పర సహకారంతో పథకాలను అభివృద్ధి పథంలో అమలు పరచాలని కేంద్ర విద్యా సలహా సంఘం సలహా నిచ్చింది.

ఈ పథకము క్రింద తగు సహకారము, దోహదము స్వచ్ఛంద సేవా సంస్థలకిస్తూ కేంద్ర ప్రభుత్వం పథకమున కవసరమగు వారి శిక్షణా బాధ్యతను స్వీకరించాలని కూడ యీ సంఘం సూచించింది.

నిర్బంధ ప్రాథమిక విద్యను విజయవంతంగా అమలు పరచుటకు స్త్రీ విద్యకై ప్రత్యేక పథకమవసరమని, ఈ విషయమును కేంద్రం చేపట్టి అవసరమగు నిధులను ప్రత్యేకించాలని, బాలికల వసతి గృహాలను తృతీయ ప్రణాళికలో అధిక సంఖ్యలో నిర్మించాలని, తృతీయ ప్రణాళికాకాలంలో ఉపాధ్యాయ శిక్షణాలయాలన్నిటికీ శిక్షణాలయాలుగా మార్చబడాలని, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తదితర విద్యాపరికరాలు ఉచితంగా ఇవ్వాలని, అలా కానిచో కనీసం తక్కువ ధరకైనా లభింపచేయాలని ఈ సంఘం తీర్మానించింది.

కేంద్ర మంత్రిత్వము తలపెట్టిన పోస్టల్, సాయంకళాశాల పద్ధతిని యీ సంఘం సూత్రప్రాయంగా ఆమోదించింది. ప్రయివేటు విద్యా సంస్థలకు ప్రభుత్వము ఇచ్చుచున్న దోహదమునకు యీ సంఘం సంకల్పిస్తూ వెల్లడించుటేకాక ప్రయివేటు విద్యాసంస్థల నిర్వహణను ప్రభుత్వము శ్రద్ధతో పరిశీలిస్తూ, అందు పనిచేయు ఉపాధ్యాయులకు అన్యాయం జరుగకుండా చూడాలని అభిలషించింది.

క్షయరోగులను 2 మాసాలే వైద్యశాలలో ఉంచాలి

రాజస్థాన్, గుజరాత్, బొంబాయి మంత్రుల సలహా

నాగ్పూర్, జన 18

క్షయరోగము నరికట్టు చర్యలను పరిశీలించుటకు రాజస్థాన్, గుజరాత్, బొంబాయి ఆరోగ్య మంత్రుల ఉప సంఘము మొన్న ఇచట సమావేశమై ఇతర రోగులకు స్థానం కల్పించేందుకై క్షయ రోగులను వైద్యశాలలందు 2 మాసాలకన్నా అధికం ఉంచకుండుటకు రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా లివ్వ నిశ్చయించింది. రెండు వారాలలో జ్వరము తగ్గిన క్షయరోగులను కూడ వైద్యశాలలోయుంచక బయటి రోగులకువలె చికిత్స చేయాలని ఈ సంఘం సూచించింది.

బడి పిల్లలకు కాన్వాసు సంచులు

దేశంలో తయారుచేయాలని ప్రధానినెహ్రూ సలహా

న్యూఢిల్లీ, జన 18

బడికిపోయే వయస్సుగల చిన్న పిల్లలు పుస్తకాలు, టిఫిన్ కారియర్లు పెట్టుకొని పాఠశాలకు వీపుకు తగిలించుకొని వెళ్ళడానికి వీలుగా చౌకరకపు కాన్వాసు సంచులు వారికి యివ్వాలని ప్రధానినెహ్రూ నిన్న యిక్కడ సూచించారు.

గ్రామాలలోని పిల్లలు కొన్ని సందర్భాలలో కారియర్లు చేతపుచ్చుకొని వస్తూవుండటం సర్వసాధారణంగా జరుగుతూవున్నది. చౌకలోలభించే చిన్నపాటి కాన్వాసు సంచులను దేశంలోని బాలబాలికలకు వెంటనే యివ్వడానికి అని యిక్కడ కూడా తయారు చేయాలని, ప్రతి సంచికి విశాలమైన మూడు అరలు అమర్చివుండటమే కాక వీటిలో వారు నడవటానికి కూడ విసులు బాటు వుండాలనేది వీటిని తయారు చేయువారు గమనించాలని శ్రీ నెహ్రూ వివరించారు.

కేంద్ర విద్యా సలహా సంఘ రజతోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు. పెద్ద పెద్ద విషయాలనుగురించి ఆలోచించే గొప్పవారికి యీ వ్యవహారం చిన్నసమస్యగా కనపడుతుంది. అయితే పుస్తకాలను పిల్లవాడు బడికి యెలా మోసుకు పోతాడన్నదే ముఖ్యమైన సమస్య. తాము దీనిని తేలికగా పరిష్కరించవచ్చునని తలుస్తున్నట్లుగూ తల్లి దండ్రులు పిల్లలకు యీ విషయంలో శ్రమను తగ్గించడానికి పూనుకొంటారని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

బల్వంత్ విద్యాపీఠ వజ్రోత్సవాలు

రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

ఆగ్రా, జనవరి 18

ఇక్కడికి పదిమైళ్ల దూరంలోగల విచ్‌పురిలోని బల్వంత్ విద్యాపీఠపు వజ్రోత్సవాలకు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాదు ప్రారంభోత్సవం చేశారు. గ్రామాలలో ఉండే 80 శాతం ప్రజానీకానికి అందుబాటులో ఉండేలా విద్యావిధానంలో సంస్కరణల అవశ్యకత ఉన్నదని శ్రీ రాజేంద్ర ప్రసాదు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మోటారు లారీ ప్రమాదాలు:ఇద్దరుమృతి

జునాఘడ్, జన 18

జునాఘడ్ సమీపంలోని చిత్రవాడ్, జాన్‌సార్ అనే రెండుగ్రామాలలో 2 మోటారు లారీ ప్రమాదాలు నిన్న సంభవించాయి. ప్రమాదాల కారణంగా యిద్దరు మృతులయ్యారు. తన పిల్లిగ్రామంలో ఒక యిల్లాలు వంటచేస్తుండగా మంటలతాకిడికి ఒళ్ళు కాలి చనిపోయింది.

వాణిజ్య వాకవారాలు

మెసర్స్ కల్వమార్యహారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జనవరి 18

(క్వింటల్ ధరలు)

వానకరాంలు	51-00 58-50
గర్కలు	42-00 46-00
పాలకుర్కులు	50-50 54-00
24 నంబర్లు	63 50 66-00
బంగారుతీగెలు	62-00 66-50
గుజ్జులు	52 00 54-00
గొట్టెబియ్యం	42-00 45-00
కుసుమబియ్యం	57-00 58-00
దొడ్డబియ్యం	49.50 50-50
పెంబర్లు కో॥	52-00 54-50
సాంబర్లు	63-50 65.50
కొత్తసాంబర్లు	55-00 59-00
మాకలు	80-00 89-00
వరంగల్ సాం. పా॥	71-50 72-00
బన్సిగోధుమలు	56 00 62-00
కుస్మలు	63-00 65-00
కందులు పెద్దవి	40-00 42-50
కందులు చిన్నవి	84 50 88-00
మినుములు	44 00 50-00
పెసగలు	48-00 52-00
బెల్లం కొ॥	82-00 88.00
పెసళ్ళు కొ॥	48-00 53-00
తెల్లతొన్నలు	44-00 47-00
పచ్చ తొన్నలు	80-00 83-50
మిరపకాయలు	102-00 140-00
పసుపు	95-00 105-00
ఉల్లిగడ్డ కొ॥	20-00 24.50
చింతపండు కొ॥	66-00 85-00
నల్ల వులువలు	81-00 81-15
తెల్లనువ్వులు	138-00 142-00
నద్దలు	39-00 41-00
పెద్ద కందిపప్పు	60-00 62-00
చిన్న కందిపప్పు	50-00 51-00
పెసరపప్పు	60-50 62-50
పెసరపప్పు	65-50 66-00
మినుపపప్పు	63-00 64-00
ఆముదాలు	63-00 67-50
లంకపిండి	42-00 48-00
ఇలాతిచాన చి॥ 18	77-00 81-00
యెర్రనువ్వులు	126-00 128-00
యెర్ర బొబ్బర్లు	50-00 51-00
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	33-00 50-50
పల్కునూనె	2[illegible]-44
ధనియాలు	76 00 92-00
వల్లికాయలు	63-00 67-00
శర్బతిగోధుమలు	
లంకపప్పులు	39-00
యెర్రగోధుమలు	42-00 46-00
ఆలుగడ్డ	30-00 35-00
పత్తిగింజలు	34-33 35-72

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

12వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

తీరందాజ్ కరీంనగర్. | సెలెక్టు టాలాం.
మరియు
ప్రభాత్ నిజామాబాద్. | కృష్ణాటాకీస్ సూర్యాపేట.
పూర్ణా రిలీజ్.
(Nima)

నేటి రాత్రి
ఎన్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణం

(తెలుగు)

నిర్మాత:
ఎన్. త్రివిక్రమరావు.

కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-0, 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
శ్రీసుందర్ - ఖమ్మం
హనుమాన్ - రాయ్‌చూర్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

10 వ వారము
అంజలీ పిక్చర్స్

బుద్ధుడు కాను బంధం

(తెలుగు)

శాయ్ టాకీస్
బొల్లారం
రహత్ మహల్
ముషీరాబాద్.
ఆటలు: 6-00, 9-30.
—ఈస్టుఇండియా విడుదల.
Trupix.

4 వ సంయుక్త వారం:

జీవితంలో అనుకున్నవి జరుగక జీవితగతి మారినప్పటికీ, తన ఆదర్శసాఫల్యతకోసం ముందుకుపోయి, మానవసేవచేయటమే మహత్తర ధర్మమని చూపించే గొప్ప సాంఘిక చిత్రం.

అన్నపూర్ణా వారి:

వెలుగు నీడలు

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, గిరిజ, రంగారావు, రేలంగి, సూర్యకాంతం

నిర్మాత: డి.మధుసూదనరావు బి.ఎ.
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.
సంగీతము: పెండ్యాల

దీపక్ హైద్రాబాద్. | ప్యారడైజ్ సికింద్రాబాద్. | శ్రీనివాస్ వరంగల్.
ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥
—నవయుగ రిలీజ్.

9 వ సంయుక్త వారము:

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్: **మాబాబు** (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి.

రీగల్- ఖైరతాబాద్. రామా- వరంగల్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
(Nima) —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

మీరు మీబట్టలను చూచి గర్వించగలరు



"డెట్" తో ఉతుకబడినవి

- "డెట్" తో ఉతుకబడిన వస్త్రములు కాంతివంతముగా కన్పించును. "డెట్" లో శుభ్రపరచబడుగల అసాధారణ గుణములు మీయొక్క వస్త్రములకు క్రొత్తదనమును సమకూర్చును.
- "డెట్" లో ఉతుకబడిన వస్త్రములు స్వచ్ఛమైన, తెల్లనివిగా కన్పించును. "డెట్" లో శక్తిగల జిగిర్ మరి మరినే గుణం ఉంటుంది. "డెట్" వస్త్రములను మచ్చ లేకుండా వరుక్రమముగా ఉతుకును, మరియు తెల్లనివస్త్రములను మరింత తెల్లనివిగాచేయును.
- క్రొత్త విధానములో మీ బట్టలను ఉతకండి. — అని "డెట్" తో "డెట్" వస్త్రములను శుభ్రమైన మరియు కఠినమైన జలములో చక్కగా ఉతుకుడు, మరియు ఇది సమర్థవంతమగు సబ్బు సమము, "డెట్" అన్ని విధమైన వస్త్రములకు సమమైనది. - మూలగాని, కఠినముగాని, రెండూగాని ఉన్నప్పుడు, తెల్లగాని లేక రంగుగల వస్త్రములుగాని.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

తంతి, తపాలా శాఖ

1961 సంవత్సరంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్, తంతి తపాలాశాఖ, హైద్రాబాద్-23 వారి కార్యాలయమునుండి రద్దీ కాగితము కొనుటకుగాను భారతాధ్యక్షుని తరఫున పైవారి కార్యాలయమునకు 25-1-61 మధ్యాహ్నం 12-00 గం॥ వరకు అందునట్లు కొటేషనులు కోరబడుచున్నవి. టెండర్లు సీల్డు కవర్లలో వుంచి పైన "రద్దీ కాగితము తీసివేయుటకు టెండర్లు" అని వ్రాసి కవరుపై డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ ఎం. కె. బెహాల్ అని పేరుతో వ్రాసి పంపవలెను. అదే రోజు సా॥ 2-30 గం॥ టెండర్లు తెరవబడును. కోటేషనుతో 100/- ఆఫీసు క్యాష్ కౌంటర్ వద్ద చెల్లించి రసీదు టెండరు వెంట జతపరుచవలెను. నగదు రసీదులేని టెండర్లు నిరాకరించబడును. ఇతర నిబంధనలు పైన పేర్కొనబడిన వారి కార్యాలయమునుండి పని రోజులలో ఉ॥ 11-00 నుండి సా॥ 4-00 గం॥ మధ్య పొందవచ్చును.

DA-107[4]/60.

ప్లేగ్, మలేరియా ఉద్యోగుల వార్షిక సమావేశం

హైద్రాబాద్, జనవరి 18

ప్లేగ్, మలేరియా శాఖ ఉద్యోగుల మొదటి వార్షిక సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షతన మొన్న జరిగింది. ఈసందర్భమున ప్రవేశపెట్టబడిన వార్షిక నివేదికలో ఉద్యోగుల కోర్కెలు తెలియజేయబడినవి. ప్లేగ్, మలేరియా శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ల స్కేళ్ళను రివైజ్ చేయాలని, యూనిఫార్మ్ సరఫరా చేయాలని, ప్రస్తుతమిచ్చు దుస్తుల సంఖ్యను హెచ్చించాలని, చౌక ధాన్యపు దుకాణములు తెరువాలని, అపాయ భృతిని పెంచాలని పైనివేదికలోఉంది. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జి. ఎల్. నందా యీ సమావేశమునకు ఒక సందేశమంపారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు	జనవ 18
పారంభం	32-04
ముగింపు	32-09

గ్రామవార్తలు

వనపర్తి బేసిక్ శిక్షణాలయ విద్యార్థి సంఘం

వనపర్తి, జనవరి 18

జనవరి 8న వనపర్తి బేసిక్ ట్రైనింగ్ పాఠశాల తృతీయ ఎన్నికలు జరగగా శ్రీ ఎ. సూర్యనారాయణ ప్రీమియర్ గా వి. జానకి దేవి యెలిమెంటరీ ఉపప్రీమియర్ గా ప్రతి తరగతినుండి నలుగురు విద్యార్థులు ప్రతినిధులుగా నిర్ణయింపబడినారు. మొత్తము 20గురు సభ్యులతో క్యాబినేట్ యేర్పాటు చేయడమైనది. జనవరి 8న సాయంత్రము 6-30 గంటలకు శ్రీ యం. పద్మనాభ రెడ్డి యం. యల్. ఎ. క్యాబినేట్ ప్రారంభోత్సవముచేశారు.

శ్రీ త్యాగరాజ ఆరాధనా మహోత్సవము

మిర్యాలగూడెం, జన 18

జనవరి 6 మొదలుకొని 8 వరకు శ్రీ చిల్లంచర్ల మట్టయ్యగారి ఆధిపత్యమున శ్రీ శింగిరికొండ కాంతయ్యగారి భవనములో శ్రీ ముళ్లపూడి వెంకటనర్సింహశాస్త్రి (సంగీత ఉపాధ్యాయులు) శిష్యబృందముతో శ్రీ త్యాగరాజ ఆరాధన మహోత్సవములు (త్రియాహ్నికం) కడువైభవముగా జరుపబడెను.

జెడ్చర్ల స్టేషన్ మాస్టరుకు వీడ్కోలు

జెడ్చర్ల, జనవరి 18

జెడ్చర్ల స్టేషనుమాస్టరు డి. సూర్యనారాయణ నాందేడునకు బదిలీ అయిన సందర్భమున ఈ మధ్య జెడ్చర్ల పౌరులు, వ్యాపారస్తులు వీడ్కోలు నిచ్చారు. వారు యిక్కడ ఉన్నది ఒక సంవత్సరమే అయినా తమ మంచి ప్రవర్తన వలన కీర్తి నార్జించారు.

తాలూకా యువజన సంక్షేమ కేంద్రం

మేడ్చల్, జనవరి 18

తాలూకా యువజన సంక్షేమ కేంద్రం యీ నెల 15 న యిక్కడ నెలకొల్పబడింది. ఈకేంద్రం ప్రదేశ్ యువజన సంక్షేమ సంస్థకు అనుబంధ శాఖగా పని చేస్తుంది. ఈసందర్భంలో సమాజ మందిరములో జరిగిన సభకు జనాబ్ కె. యం. ఖాన్ అధ్యక్షత వహించారు. సభలో తాలూకా సంక్షేమ కేంద్ర నిర్వాహక వర్గానికి యీ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షు, ఉపాధ్యక్షులు శ్రీ కె. గోపాల్, శ్రీ బి. బాబూరావు, డి. నర్సింగరావులు, కార్యదర్శి, సహాయ కార్యదర్శులు శ్రీ సి. వెంకట్ రామా రెడ్డి, శ్రీ డి. హరిశంకర్, డి. చందర్ లు ఎన్నికయినారు.

కర్నూలు మునిసిపల్ కౌన్సిలు సమావేశం

కర్నూలు, జనవరి 18

"కర్నూలు పురపాలక సంఘాన్ని ఎందుకుగాను రద్దుచేయకూడదో నన్న ప్రభుత్వ ఉత్తర్వును ఉపసంహరించుకొని పట్టణప్రజల కోరికను మన్నించాలని కోరుతూ తీర్మానించినట్లు" అధ్యక్షులు శ్రీ మహబూబ్ అలీఖాన్ "మిన్సిట్" పుస్తకంలో వ్రాసియించారు

కర్నూలు కౌన్సిల్ అత్యవసరముగా గత 11న సమావేశమయినది. 82 మందకుగాను 28 మంది హాజరయినారు. గత సమావేశం లో ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాన్ని తిరిగి శ్రీ కె. విఠల్ రావు ప్రతిపాదించారు దానికి వ్యతిరేకంగా శ్రీ జానీమియ్యా ప్రతిపాదిస్తూ కౌన్సిలు కార్యకలాపాలకు మాత్రమే కౌన్సిల్ బాధ్యత వహిస్తుందిగాని కార్యాలయ కార్యకలాపాలను ఉద్యోగులు కారణము కాబట్టి కౌన్సిల్ ను రద్దు చేయకుండా ప్రజాస్వామిక ప్రభుత్వంలో పురపాలకపరిపాలనను భగ్నంచేయరాదని రద్దుఉత్తర్వును రద్దుపరచాలని వారు యిచ్చిన తీర్మానవ్రతంలోవున్నది

అంతట ప్రతిపక్ష సభ్యులు ఈతీర్మానానికి వ్యతిరేకిస్తూ 14మంది వాకౌటు అయినారు. కౌన్సిల హాలులో 9మంది మాత్రమే వున్నారు వారిలో శ్రీ అబ్దుల్లా ఖాన్, శ్రీ కె. నాగిరెడ్డి గార్లుకూడా కౌన్సిలును రద్దుచేయడమే పట్టడానికి శ్రేయస్కరమన్నారు.

తరువాత అధ్యక్షులు శ్రీ మహబూబ్ అలీఖాన్ పై తీర్మానాన్ని మిన్సిట్ పుస్తకంలో వ్రాసివేశారు

మా కర్నూలువిలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

"కర్నూలుపట్టణంలోని ప్రజలంతా కౌన్సిల్ లో ప్రతి సమావేశము ప్రమాదపరిస్థితులలో జరగడం చూచి పట్టణఅభివృద్ధి జరగాలంటే కౌన్సిల్ వెంటనే రద్దుచేయడం మంచిదని అనుకుంటున్నారు. ప్రతిపక్ష నాయకుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య మా విలేఖరితో మాట్లాడుతూ ఈ నిరంకుశ పరిపాలన కంటే రద్దుకావడమే మంచిదని తెల్పారు. (మా. వి.)

రుద్రవరం పంచాయతీ సమితి వ్యవహారం

కర్నూలు, జనవరి 18

కర్నూలుజిల్లా రుద్రవరం పంచాయతీసమితి జిల్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్ శ్రీ వై. మస్తాన్ పంచాయతీసమితి తీర్మానాలకు వ్యతిరేకముగాను, అధ్యక్షునికి సహకార సహాయాలు యివ్వకుండా పరిపాలనను నిరంకుశంగా సాగిస్తున్నందులకు ఇటీవల పంచాయతీ సమితిసభ్యుడు సమావేశమై సమితి ఉద్యోగస్థుల బాధ్యతలను గురించి చర్చించడమే గాక పై ఉద్యోగి శ్రీ వై. మస్తాన్ పరిపాలన విశేషీకరణ ఆశయానికి వ్యతిరేకంగా ప్రవర్తించడంవల్ల ప్రజావసరాలు కుంటుపడుతున్నట్లున్నూ, దానివల్ల పంచాయతీ సమితుల ప్రాధాన్యము బలహీనత పడుతున్నట్లు అధ్యక్షులు శ్రీ జి తిమ్మారెడ్డి తెల్పుతున్నారు. సమితిఅధికారి సమితి అధ్యక్షునికి సలహాలతో పాటు పరస్పర సహకారం యివ్వాలిగాని అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ సమితి సభ్యులపై అధికారం చెలాయించరాదని శ్రీతిమ్మారెడ్డి పేర్కొన్నారు. (మా. వి.)

హరిజన మహాసభ

కర్నూలు, జనవరి 18

కర్నూలుజిల్లా రవ హరిజన మహాసభను ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య ఈ రోజు సాయింత్రము డోన్ లో ప్రారంభించినారు.

ఈ మహాసభకు కర్నూలుజిల్లాహరిజనసేవక సంఘ కార్యదర్శి శ్రీయన్ ఎ. లింగం (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

సభా ప్రార్థన ప్రారంభమయిన తర్వాత ఆహ్వాన సంఘ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు క్రిందిసన్మాన పత్రము ను సమర్పించారు. (మా. వి)

మెడికల్ ఎగ్జిబిషన్

కర్నూలు, జనవరి 18

కర్నూలు వైద్య కళాశాలలో ఈ నెల 20, 21, 22 తేదీలలో ప్రథమ ఆరోగ్యవైద్యవస్తు ప్రదర్శనము జరుపబడును అందులో ముఖ్యంగా కుటుంబ నియంత్రణ శాఖవారి ప్రదర్శనలను చూపిస్తారు. మరియు పంచరంగుల వైద్య సినిమాలను ప్రదర్శిస్తారు.

ముఖ్యమంత్రి వద్దకు లారీ, బస్సు యజమానుల రాయబారం

కర్నూలు, జనవరి 18

కర్నూలు జిల్లా లారీ, బస్సు యజమానుల సంఘ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్యకు తమ అవసరాలను, కష్టాలను గురించి వినతి పత్రమును సమర్పించారు. వారిలో ముఖ్యులు శ్రీ యం సత్యనారాయణ (అధ్యక్షులు) శ్రీ ఇదుర్ సాహెబ్, యం. ఎ. అజీమ్, గవర్నేని మాధవరావు, ఎ. రామచంద్రారెడ్డి సి హనుమంతరెడ్డి యింకా తదితరులున్నారు.

గద్వాల కాంగ్రెస్ అడహాక్ కమిటీఏర్పాటు

గద్వాల, జన 18

మహబూబునగరం జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. శిద్దిలింగప్ప గద్వాల తాలూకా కాంగ్రెసు అడహాక్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు పాగా పుల్లారెడ్డి (అధ్యక్షులు), సి. బి నాయుడు (ఉపాధ్యక్షులు), శేషాద్రి (కార్యదర్శి), టి. నాగప్ప, తిప్పారెడ్డి, (ధారూరు), అనవర్ బేగ్ (పుప్పెరు), నారాయణప్ప (మాచర్ల), సుంకనుగౌడు (తాండ్రపాడు), నర్సింగ్ రావు (అయిజ) అను వారలను ప్రకటించారు.

సంగం పంచాయత్ కమిటి

కాంగ్రెస్ అభిమానుల కైవసం

జహీరాబాద్, జన 18

ధనాశ్రీగ్రామ పంచాయతికి కాంగ్రెస్ అనుకూలురు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోగా మొత్తం 6 స్థానాలకు కమ్యూనిస్టులే ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడింది. కాంగ్రెస్ వారి ఉపసంహరణకు కారణమేమిటో తెలియలేదు

సంగం పంచాయత్ ఎన్నికలందు కాంగ్రెస్ వాదులే రెండు కక్షులుగా చీలారు. సంగం సర్పంచ్ శ్రీ నారాయణరావు ఒక కక్షను, మిర్జాపూర్ బ్లాక్ సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు రెండో కక్షను బలపరచగా శ్రీ రామచంద్రరావుకక్షకు చెందినవారందరూ ఎన్నుకోబడినారు. అయితే ఇచట రెండు కక్షులవారు చర్చలు జరుపుకొని పోలింగ్ అవసరం లేకుండానే 6 గురు అభ్యర్థులనుఎన్నుకొనుట గమనించదగి యున్నది.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు

స్వతంత్రపార్టీ నాయకుని విమర్శ

నల్లగొండ, జనవరి 18

మధ్యతరగతికి చెందిన ప్రజానీకానికి వాని కలిగించాలని, స్వంత వృత్తి మీద ఆధారపడి కాలక్షేపం చేస్తున్న వారిని ప్రభుత్వం తన గుప్పిటిలో కీలుబొమ్మలుగా నలుపుకోవాలని కాంగ్రెసు ప్రభుత్వం అఖిలపక్షస్థులన్నదని యిక్కడ గాంధీ పార్కులో జరిగిన పెద్ద బహిరంగసభలో అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్ జి. రంగా విమర్శించారు.

తెలుగు రచనలపోటీ

అకాడమీ సూచనలు

హైద్రాబాద్, జనవరి 18

అకాడమీ ప్రతి సంవత్సరము తెలుగులో వ్రాయబడ్డ ఉత్తమ గ్రంథాలకు పారితోషికాలు యివ్వడానికి రూపొందించిన పథకం ననుసరించి సంస్థపాలకవర్గం 1960 - 61 సంవత్సరానికిగ్రంథరచనకు రెండు అంశాలను ఎన్నికచేశారు. మొదటిది సాంఘిక నాటకం రెండున్నర లేక మూడు గంటలు ప్రదర్శించడానికి వీలయ్యే సాంఘిక నాటకం. ఇది నవ్యపంథాలో వుండి ప్రదర్శనయోగ్యమైన పూర్తి నాటకంగా రూపొందాలి. రెండవది - ఆంధ్ర కర్నాటక సారస్వతములు-పరస్పర ప్రభావము (తెలుగు కన్నడ భాషలు వాటి పరస్పర ప్రభావం)

ఈ గ్రంథం వ్రాత ప్రతి రాయల్టీ సైజులో అచ్చువేస్తే దాదాపు 8 వందల పేజీలకు సరిపోయేటట్లుఉండాలి. దీని లో వాడేభాష వ్యవహారికముగాని గ్రాంథికంగాని ఉండవచ్చు. పాలకవర్గం పేర్కొన్న విషయాలలో ప్రతిదానికి 2 వేల రూపాయలు పారితోషికం యివ్వబడుతుంది.

ఈరెండు అంశాలపై తయారయ్యే గ్రంథాలను 1961 డిశంబర్ 31వాటికి అకాడమీకార్యాలయానికి అందునట్లు రచయితలు పంపాలి.

ఈ పోటీలో పాల్గొనువారు పయి రెండు అంశములకు సంబంధించిన గ్రంథముల వ్రాత ప్రతులు విడివిడిగా రెండుచొప్పున అకాడమీకి అందచేయవలెను. రచయితలు పంపే ఇతరభాషలకు చెందిన అనువాదాలు అనుకరణలు (మాతృకలు) యీసందర్భంలో పరిశీలించబడవు.

ఈపోటీలకు పంపేరచనలలోఉత్తమమయినదిగా నిర్ణయం జరిగిన తర్వాత ఆ రచయితకు 5 వందలరూపాయలు మొదటి వాయిదా మొత్తంగా అకాడమీ ముట్టజెబుతుంది. అప్పుడారచయిత అరు నెలలలోగా బహుమతి పొందిన పుస్తకాన్ని అచ్చు వేసి ఒక పుస్తకం అకాడమీకి. 2 పుస్తకాలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖకు అందచేయవలెను. బహుమతి పొందిన రచయితకు మిగిలిన 15 వందలు రూపాయలు పుస్తక ప్రచురణ పూర్తి అయి, వాటిని ఆయన విడుదల చేసినవాడు చెల్లించబడతాయి. ఈ రచనల పోటీ ఫలితాలు విషయంలో అకాడమీకార్యవర్గం చేయు నిర్ణయం తిరుగు లేనిదని చెప్పబడుచున్నది.

పెన్షన్ల చెల్లింపు

హైద్రాబాద్, జనవరి 18

హైద్రాబాదు నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, 1961 జనవరి 21 వ తేదీన ప్రభుత్వం సెలవు ప్రకటించినందువల్ల, ఆ రోజున జరుగవలసివున్న పెన్షను చెల్లింపులు ఆమర్నాడు చెల్లింప బడతాయనీ, అదే విధంగా ఆతరువాత తేదీలలో జరుగవలసిన చెల్లింపులు పాటి మరుసటి రోజులలో చెల్లింపబడతాయని హైద్రాబాదులోని పెన్షను చెల్లింపుల కార్యాలయం ఇన్‌ఛార్జి అధికారి ప్రకటిస్తున్నారు. పురుషుల విభాగములో ముక్తర్స్ మనహా జేర్ బాకీ బాపతు చెల్లింపులు జనవరి 31 వ తేదీన జరుగుతాయి. ఈ తేదీన చెల్లింపులు ఉండవని లోగడ ప్రకటించడం జరిగింది. స్త్రీల విభాగంలో జనవరి 30, 31 వ తేదీలలో జరుగవలసివున్న చెల్లింపులు 32వ తేదీననే జరుగుతాయి.

గ్రామ పంచాయత్ ఎన్నికలు

హాయాత్‌నగర్

హాయాత్‌నగర్, జన 18

హాయాత్‌నగర్ లో గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 22-12-60 రోజున జరిగినవి. శ్రీ యుతులు బి. సుదర్శన్‌రావు. టి. నర్సింహగుప్త, వై. కిష్టయ్య గౌడు పి. సత్యయ్య ముదిరాజ్. కె. యాదగిరిరెడ్డి హరిజన్ జెనిగే ఎల్లయ్య అనువారు పంచాయతీ సభ్యులుగా ఎకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

నర్మెట

జనగామ తాలూక నర్మెట బ్లాకులో నర్మట గ్రామ పంచాయతీ ఎన్నికలు జనవరి 9 న జరిగినవి. లోగా ఈ నర్మెట గ్రామము కాంగ్రెసు బోర్డు ప్రసిడెంటు మరియు నర్మెట బ్లాకు ప్రసిడెంటుగా శ్రీ మల్లాడి వెంకట రాంనర్సింహారెడ్డిగారు యుండిరి. వీరు కాంగ్రెసు వైపు నుండి మొత్తము పన్నెండు (12) సీట్లకు తమ అభ్యర్థులను ఎన్నికలలో నిలబెట్టిరి. అందుకుజనగామతాలూకా కమ్యూనిస్టు నర్మెట బ్లాకు కమ్యూనిస్టు పార్టీ మరియు యం. యల్. ఎ. జి. గోపాల్ రెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీ వైపునుండి పన్నెండు (12) గురు అభ్యర్థులను కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా నిలబెట్టి, మొత్తము తాలూకా కమ్యూనిస్టు పార్టీ ముందునుండి ఈ గ్రామములో కేంద్రీకరించి, వారి అభ్యర్థులను గెలిపించుటకు బంధోండమైన కృషిచేసి తుదకు రెండు సీట్లు గెలుచుకోగలిగారు. కాంగ్రెసు అభ్యర్థులైన శ్రీ రాం నర్సింహారెడ్డిగారికి శ్రీ చన్నపురెడ్డిగారికి ప్రత్యర్థులైన ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు శ్రీ పొతూరి సాయిరెడ్డి శ్రీ తమ్మల వెంకటయ్య వారి వారి ధరావతులను కోల్పోయిరి. కమ్యూనిస్టు పార్టీకి నర్మెట గ్రామ ప్రజలు తిరిగి మరి ఒక సారి తగిన శాస్తి చెప్పినారు.

వెల్దండ

జనవరి 12 న నర్మెట బ్లాకులో వెల్లండ గ్రామ పంచాయితి ఎన్నికలు జరిగినవి. మొత్తం (10) పది సీట్లకు కాంగ్రెసు మరియు కమ్యూనిస్టులు పోటీచేసినారు. ఇందులో లోగాబోర్డు ప్రెసిడెంటుగా యున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీసిర్రాసర్వారెడ్డి(2) రెండు సీట్లకు పోటీ చేసినారు. ఇక్కడ మొత్తం తాలూకా మరియు బ్లాకు కమ్యూనిస్టు కార్యకర్తలు మరియు ఎమ్. ఎల్. ఏ. శ్రీ జి. గోపాల్ రెడ్డి తమ కమ్యూనిస్టు కంచుకోట అని చెప్పుకునే ఈ వెల్దండ గ్రామములో తమ అభ్యర్థులను గెలిపించుటకు ఎంతయో కృషిచేసిరి. కాని వెల్దండ గ్రామ ప్రజలు వీరి బూటకపు ప్రచారానికి బుద్ధిచెప్పి కాంగ్రెసు వైపు నుండి నిలబడిన (10) పదుగురి అభ్యర్థులలో (8) ఎనమండుగురిని నెగ్గించుకున్నారు. ఇందులో బోర్డు ప్రసిడెంటుగాయున్న శ్రీ సిర్రాసర్వారెడ్డి గారు (2) రెండు సీట్లలో ఓడి. ఒక సీటుకు ధరావతు కోల్పోయినారు. ఇది కాక మరి (2) రెండు సీట్ల ధరావతు కుడా కమ్యూనిస్టు అభ్యర్థులు కోల్పోయిరి.

బహుమతి ప్రదానం

ప్రాంతీయ పాటలు, నాటక గోష్ఠి సందర్భంలో

వరంగల్, జన 18

స్థానిక ప్రభుత్వ బహుశాఖ్య సాధికోన్నత పాఠశాల ఆవరణలో యీ నెల 11న 1960-61 సంవత్సరపు వరంగల్ ప్రాంతీయ పాటలు, నాటకాల గోష్ఠి సందర్భంలో బహుమతి ప్రదానసభ జరిగింది. సభకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతవహిస్తూ విద్యార్థులు తమ చరిత్రాత్మకమైన ప్రతిభను అభివృద్ధిచేసుకోడానికి యెక్కువగా యిలాంటి సదస్సులలో పాల్గొనాలని సలహాయిచ్చారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి రాజ్యంసిన్హా గోష్ఠిలో పాల్గొని పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

జిల్లాస్థాయిలో సాగిన పోటీలలో మొదటిబహుమతి అందుకొన్న జట్లు వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలకు చెందినవారు. వీరే తర్వాత నిర్వహించబడ్డ ప్రాంతీయపోటీలలోపాల్గొన్నారు.

ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాల నుండి వచ్చిన జట్లు ప్రథమ ద్వితీయ బహుమతులు సంపాదించుకున్నాయి. డోర్నకల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రగతి నాటకంలో నటించిన ఆనంద్ కుమార్ ఉత్తమగాయకుడుగా బహుమతి పొందాడు. పెద్దపల్లిలోని కరీంనగర్ జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన "విజయతిలకం"లో వేషంవేసిన కుమారి సరళకు ఉత్తమనటిగా బహుమానం లభించింది. మంచిసన్నాహకుని బహుమతి ఖమ్మంజిల్లా రామవరం హైస్కూలు అర్హనైనందుకు దక్కింది.

రెండు రోజుల గొప్ప వేలం అమ్మకం

కాచిగూడ రోడ్డు చాదర్ ఘాట్ బ్రిడ్జి సమీపమున మున్సిపల్ గార్డెన్ ఎదుట స్ట్రీట్ అబ్రర్వన్‌నందు 1961 జనవరి 22, 23 ఆది, సోమవారములు ఉ॥ 11-0 గం॥ విలువైన ఖరీదుగల ఫర్నీచర్, కాశ్మీర్ అండ్ పర్షియన్ వెల్ వెట్ కార్పెట్లు క్యూరియా సిటీ, ఇ. పి. ఎన్. ఎస్. వస్తువులు అందమైన విగ్రహములు, పాతక్రాకరీ మున్నగునవి వేలం వేయబడును.

బ్రదివిశాల్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్ సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

రాష్ట్రపోకడలు

అర్థిక న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 18 వ తేదీ రాత్రి 9-35 గంటలకు రైలుదేరి విజయవాడ వెళ్ళి అచ్చటినుంచి గుంటూరు వెడతారు. 20వతేది ఉదయం 5-40 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ఆయన తిరిగి జనవరి 21 వ తేదీ రాత్రి 9-35 గంటలకు రైలు దేరి కొత్తఢిల్లీ వెడతారు. తరువాత ఖాట్రాసంగల్ ప్రాజెక్టు చండీగఢ్, బొంబాయిలకు వెళ్ళి ఫిబ్రవరి 1 వ తేదీ ఉదయము 8-15గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు.

చార్‌మీనార్ సిగరెట్ ఫ్యాక్టరీ

రాంనగర్ యందు నాలుగు కొట్లుగల ఒక రెండంతస్తుల బంగ్లా మరియు ఒక భవనము అమ్మకమునకు గలవు నెలకు రు. 180/-లు కిరాయ వచ్చుచున్నది. 22-1-61 (ఆదివారము) సా॥ 4-00 గంటలకు ఆఖరిసారి వేలం వేయబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్ ఈసామియా బజార్ హైద్రాబాద్.

ప్రకటన

ఇందు మూలమున గంజి సిద్దమ్మకు మరియు ఆమె తల్లి దండ్రులకు తెలియ జేయునదేమనగా నిన్ను నేను వివాహముచేసుకొని సుమారు 15 సంవత్సరములైనది, కొంతకాలము వాతో సంసారముచేసి ఇప్పుడు సుమారు 8 సంవత్సరములనుండి పిల్లలతో సహా నీ తల్లిగారి యింటిలోనే వుంటున్నావు, నేను వచ్చి ఎన్ని సార్లు రమ్మని చెప్పినను రాకుండా వాకు నీకు ఎట్టి సంబంధములేదనియు మరియు నీ తల్లి దండ్రులు నిన్ను పంపించకుండా నన్ను రెండవ వివాహము చేసుకొమ్మనియు చెప్పియున్నారు. తరువాత నీకు స్టీడరు నోటీసు కూడా యిచ్చియుంటిని సమాధానము లేదు కావున యీ నోటీసు యిచ్చిన తేది నుండి 15 రోజుల లోపున నీవు వచ్చి వాతో సంసారము చేయగలవు, లేని యెడల నేను రెండవ వివాహము చేసుకోగలను తదుపరి వాపైనగాని, వా ఆస్తిపైనగాని నీకు, నీ పిల్లలకు ఏ విధమైన హక్కువుండదు.

ఇట్లు
గంజి అంజయ్య
ఇంటి నెం. 79-19
ఘాంస్‌మండి సికింద్రాబాద్

రేపు సా॥ 3-30 నుండి ప్రారంభం.

హెచ్. ఎల్. కె. ప్రొడక్షన్స్

లాల్ ఖిల్లా

తా: బైరాజ్, నరూపరాయ్, హెలెన్, తివారి, బి. ఎమ్. వ్యాస్ & సుందర్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.
సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి.

మొగల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ కాలమున ఇద్దరు రచయితలచే రచింపబడిన గాథ.

లిబర్టి బషీర్‌బాగ్. ప్రకాష్ మంగల్‌హాట్. మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

24 వ వారము

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

ప్యాలెస్ హైద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-45 గం॥

మరియు ఔరంగాబాద్, నాందేడ్, జాల్నా, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, రాయ్‌చూర్, మహబూబ్‌నగర్.

Bahar) —కె మినీ విడుదల.

ప్రకటన

ఇందు మూలమున గంజి సిద్దమ్మకు మరియు ఆమె తల్లి దండ్రులకు తెలియ జేయునదేమనగా నిన్ను నేను వివాహముచేసుకొని సుమారు 15 సంవత్సరములైనది, కొంతకాలము వాతో సంసారముచేసి ఇప్పుడు సుమారు 8 సంవత్సరములనుండి పిల్లలతో సహా నీ తల్లిగారి యింటిలోనే వుంటున్నావు, నేను వచ్చి ఎన్ని సార్లు రమ్మని చెప్పినను రాకుండా వాకు నీకు ఎట్టి సంబంధములేదనియు మరియు నీ తల్లి దండ్రులు నిన్ను పంపించకుండా నన్ను రెండవ వివాహము చేసుకొమ్మనియు చెప్పియున్నారు. తరువాత నీకు స్టీడరు నోటీసు కూడా యిచ్చియుంటిని సమాధానము లేదు కావున యీ నోటీసు యిచ్చిన తేది నుండి 15 రోజుల లోపున నీవు వచ్చి వాతో సంసారము చేయగలవు, లేని యెడల నేను రెండవ వివాహము చేసుకోగలను తదుపరి వాపైనగాని, వా ఆస్తిపైనగాని నీకు, నీ పిల్లలకు ఏ విధమైన హక్కువుండదు.

ఇట్లు
గంజి అంజయ్య
ఇంటి నెం. 79-19
ఘాంస్‌మండి సికింద్రాబాద్

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం హైద్రాబాద్.
తేది 18-1-1961

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుల ప్రత్యేక సమావేశం 1961 జనవరి 27 వ తేది శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ హాల్ దారుల్‌షఫాలో జరుగుతుంది. సమావేశంలో యీ క్రింది అంశాలను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది.

1. కార్పొరేషన్ స్థాయీ సంఘానికి (స్టాండింగ్ కమిటీకి) జరిగిన ఎన్నికలు అక్రమంగా ఉన్నవన్న అభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఎందుకు రద్దుచేయకూడదు అని యిచ్చిన సంజాయిషీ నోటీసును గురించి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అందచేసిన పత్రం పరిశీలన:

2. అఖిలభారత స్థానిక స్వపరిపాలన సంఘము జరుపనున్న పురపాలక సంఘాల మహాసభకు ప్రతినిధులను పంపడానికై సవరించబడ్డ ప్రతిపాదనల దృష్ట్యా స్థాయీసంఘం చేసిన తీర్మానం.

3. బొంబాయిలో జరిగే అఖిలభారత మేయర్ల మహాసభ విషయంలో స్థాయీసంఘం తీర్మానం.

4. పన్నుల్ హైద్రాబాదు కార్పొరేషన్ అధికార ముద్ర (మానోగ్రామ్) విషయంలో స్థాయీసంఘం చేసిన తీర్మానం.

(మేయర్ అనుమతిన)

9 వ వారము

ఎస్. పి. పిక్చర్స్:

జాలీనోయ్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త, ఓంప్రకాష్.

దిల్‌షాద్ - హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30.

మినర్వా- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం, హైద్రాబాదు
తేది. 18-1-1961

ఇటీవల వాయిదాపడ్డ సమావేశంలో చర్చనీయాంశంగా వున్న హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ అందచేసిన 1961-62 బడ్జెట్ అంచనాల సిఫార్సులు పరిశీలించడానికి 1961 జనవరి 28వ తేది సోమవారం సాయంత్రం 4 గంటలకు హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుల సమావేశం దారుషఫా హాలులో జరుగుతుంది.

కార్యదర్శి.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

ఉత్తేజపూరితమైన సాంఘిక చిత్రము.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడచుచున్నది

ఎ. వి. ఎమ్స్. సాంఘిక చిత్రము.

బింద